# నెల వంక వచ్చేసింది... పండుగ తెచ్చిసింది...




- పవిత్ర రంజాన్ మాసం మొదలైంది
- విద్యుత్ దీపలతో ముస్తాబవుతున్న ప్రార్ధన మందిరాలు
- ఉపవాస దీక్షకి ఉపక్రమిస్తున్న ముస్లింలు

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-
పవిత్ర రంజాన్ మాసం మొదలెంది. ముస్లింల అతి పెద్ద పండుగల్లో ఒకటి ఈ రంజాన్. ఉపవాసం వారి ఊపిరిగా ఈ నెల రోజులు జీవిస్తారు. ఊరు, వాడ, పల్లె, పట్నం, చిన్నా పెద్దా, ఆడా మగా, ముసలీ ముతకా అనే తేడా లేకుండా ఎవరి నోట విన్నా అల్లాహు అక్బర్ అంటూ అమృత వచనాలే జాలువారుతూ ఉంటాయి.

2 లో..


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 02, మార్చి 2025
18వ వసంతంలోకి...





## బోరు మీద ఊరు... పల్లంలో నీరు...

# దాహం తీరేదెలా సారు

- మిషన్ భగీరథ ఇంజనీర్ల అద్భుత ప్రతిభ
- కందిపాడు గ్రామంలో 70% ఇళ్లకు అందని తాగునీరు
- పనిచేయని చేతి పంపులు
- జిల్లా స్థాయి అధికారులు స్పందించాలి

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-
నీరు పల్లమెరుగు నిజం దేవుడెరుగు అనే సామెత మరిచినట్టున్నారు మిషన్ భగీరథ అధికారులు.అందుకే పల్లంలో నీటిని ఎత్తున ఉన్న గృహాలకు మళ్ళించే విఫలయత్నం చేసి ఆదివాసీల ఆవేదనకు కారకులయ్యారు.చర్ల మండలం లక్ష్మి కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలోని పూర్తి ఆదివాసీ గ్రామమైన కందిపాడులో మిషన్ భగీరథ పథకం కింద సౌర విద్యుత్ తో నడిచే మోటార్, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న 52 ఇళ్ళకు నల్లా కనెక్షన్లు ఇచ్చారు.



2 లో..

## ఆర్ఓబి పై ప్రమాదాలను నియంత్రించేది ఎవరు?

- విద్యుత్ సౌకర్యం, మెట్లు ఏర్పాటు చేయాలని ప్రజల వేడుకోలు
- తాత్కాలికంగా హోర్డింగులైనా ఏర్పాటు చేయాలని వినతి



2 లో..

## మా ఊరి రాజావారి చేపల చెరువు లో లీలలు

- పందిళ్ళపల్లి మత్స్యశాఖ సంఘంలో లుకలుకలు....
- మత్స్యశాఖ సంఘం సభ్యత్వాల పేరట బాధితుల నుంచి పాలకవర్గం వసూళ్లు పర్వం....
- వారసత్వం పేర్లు నమోదు చేయాలంటే 10000 కట్టాల్సిందేనట...!
- మత్స్యశాఖ సభ్యత్వాలు అమ్మకాలు కొనుగోలు ప్రక్రియ పట్టించుకోని అధికారులు...





6 లో..

## పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




2 లో..

## ఖమ్మం నగరంలో పేరుకు నెంబర్ వన్ కార్పొరేషన్...

# అభివృద్ధిలో మాత్రం శూన్యం..



- కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలో అధ్వానంగా రోడ్లు..
- నిధులుమంజూర్ అంటూ ప్రచారం... పనులు ప్రారంభించని పరిస్థితి.. రోడ్లు అధ్వానంతో పాటు...
- సైడ్ డ్రైన్లు లేక మురుగు నీటిలో దోమల బెడద.. తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రజా ప్రతినిధులకు కాలనీవాసులు విజ్ఞప్తి.



2 లో..

సూర్య
www.suryaa.com
ఆదివారం 02, మార్చి 2025

# బోరు మీద ఊరు..... పల్లంలో నీరు..... దాహం తీరేదెలా సారు



మొదటి పేజీ తరువాయి

ఇంతవరకూ బాగానే ఉన్నా ట్యాంక్ ఏర్పాటు చేసిన ప్రాంతం లోతట్టులో ఉండడం వల్ల ట్యాంకుకు దగ్గరలో ఉన్న 13 ఇళ్ళకు మాత్రమే నీటి సరఫరా జరుగుతుంది.బోరుమీద ఉన్న 39 ఇళ్ళకు చుక్క నీరు కూడా సరఫరా జరగక ఆ కుటుంబాలు తాగునీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు.గ్రామంలో ఉన్న 6 చేతి పంపులలో నాలుగు పాడైపోగా ప్రస్తుతం రెండు మాత్రమే పనిచేస్తున్నాయి. ఆ రెండు పంపుల ద్వారా వచ్చే నీరు చిలుము కంపు కొడుతుండడంతో తాగు నీటికోసం తాలిపేరు నదికి వెళ్లాల్సిన దుస్థితి దాపురించిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అవగాహన లోపమే తమకు శాపమైందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంజనీరింగ్ చదివిన అధికారులకు ఏది పల్లమో ఏది ఎత్తైన ప్రదేశమో తెలియకపోవడం విడ్డూరంగా ఉందని మండిపడుతున్నారు.

**- కాంట్రాక్టర్ తో లాలూచీ పడ్డారా?**

పేదల కోసం ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు చేపడుతుంటే అధికారుల నిర్లక్ష్యం వల్ల అవి పేదలకు చేరడం లేదు. కందిపాడు గ్రామంలో పైపులైన్లు ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ తో మిషన్ భగీరథ జూనియర్ ఇంజనీర్ స్థాయి అధికారి లాలూచీపడి తూతూ మంత్రంగా పనులు చేయడం వల్లనే తమకు తాగునీరు అందడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఐదేళ్లుగా తమ సమస్య చెబుతున్నా అధికారులు తమ గోడు పట్టించుకోవడం లేదని అంటున్నారు. ప్రభుత్వ పథకాలను పేదవారికి అందకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**- పని చేయని చేతి పంపులు**

కందిపాడు గ్రామంలో ఆరు చేతి పంపులు ఉన్నాయి.ఆరింటిలో నాలుగు మరమ్మత్తులకు గురవగా కేవలం రెండు చేతి పంపులు మాత్రమే పని చేస్తున్నాయి.వాటి ద్వారా వచ్చే నీరు తాగడానికి పనికిరాక పోవడం వల్ల గృహ అవసరాలకు వాడుకుంటున్నారు.చేతి పంపుల ద్వారా వచ్చే నీరులో ఫ్లోరైడ్ ఉండడంతో ఆ నీటిని తాగడం వల్ల కిడ్నీ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయి.ఈ కారణంగా గ్రామస్తులు కష్టమైనా తాలిపేరు నది నుండి తాగునీటిని తెచ్చుకుంటున్నారు.

**- ఆదివాసీల బాధలు పట్టించుకోని అధికారి**

తాగునీటి కోసం తాము పడుతున్న తిప్పలను మిషన్ భగీరథ జూనియర్ ఇంజనీర్ కు పలుమార్లు తెలిపినా ఆయన తమ బాధలు పట్టించుకోవడం లేదని, మారుమూల గ్రామంలో ఉన్న ఆదివాసీలే కదా వాళ్ల తిప్పలేవో వాళ్లు పడతారులే అన్న చందంగా ఉదాసీనంగా ఉంటున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి అలసత్వం వహిస్తున్న అధికారిపై చర్యలు తీసుకొని,తమ సమస్యను పరిష్కరించి కందిపాడు గ్రామంలోని అన్ని కుటుంబాలకు రక్షిత తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## నెల వంక వచ్చేసింది... పండుగ తెచ్చిసింది...

మొదటి పేజీ తరువాయి

మానవుల్లో దైవభక్తిని, దైవభీతిని, సదాచారాన్ని, మానవీయ విలువల్ని జనింపజేయడానికి సృష్టికర్త ఉపవాస వ్రతాన్ని విధిగా నిర్ణయించాడు. దైవాదేశ పాలనకు మనిషిని బద్ధునిగా చేయడమే ఉపవాస దీక్షల అసలు లక్ష్యం. ఒక నిర్ణీత సమయానికి మేల్కొనడం, సూర్యోదయం కాకముందే భుజించడం(సహెరి), సూర్యాస్తమయం వరకూ పచ్చి మంచినీళ్ళు కూడా ముట్టకుండా, రోజూ ఐదుసార్లు దైవారాధనచేస్తూ సూర్యాస్తమయం తరువాత రోజా విరమించడం(ఇఫ్తార్), మితాహారం తీసుకోవడం, మళ్ళీ అదనపు ఆరాధనలు అంటే తరావీహ్ నమాజులు చేయడం, మళ్ళీ తెల్లవారు ఝామున లేవడం – ఈవిధంగా రమజాన్ ఉపవాస వ్రతం మనిషిని ఒక క్రమశిక్షణాయుతమైన, బాధ్యతాయుతమైన, దైవభక్తి పరాయణతతో కూడుకున్న జీవనవిధానానికి అలవాటు చేస్తుంది.మానవుల్లో ఇంతటి మహోన్నత విలువలను, సుగుణాలను జనింపజేసే వ్రతాన్ని పరాత్పరుడైన అల్లాహ్ వారికి అనుగ్రహించినందుకు, వాటిని వారు నెలరోజులూ త్రికరణ శుద్ధిగా పాటించడం చేస్తారు. మరో ముఖ్య విషయం ఏమిటంటే, పవిత్ర రమజాన్ నెలలోనే సమస్త మానవాళి సన్మార్గ దీపిక అయిన మహత్తర గ్రంథరాజం ఖురాన్ను దేవుడు మానవాళికి ప్రసాదించాడు. సమస్త మానవజాతికీ మార్గదర్శక జ్యోతి పవిత్ర ఖురాన్. సన్మార్గం చూపే, సత్యాసత్యాలను వేరుపరిచే స్పష్టమైన ఉపదేశాలు ఇందులో ఉన్నాయి. ఈ గ్రంథరాజం మానవులందరికీ సన్మార్గ బోధన చెయ్యడానికి అవతరించిన ప్రబోధనా జ్యోతి. దైవ ప్రసన్నతను చూరగొనడానికి రోజా పాటించడం, తరావీహ్ లు ఆచరించడం, దానధర్మాలు చేయడంతో పాటు, ఈ నెల చివరిలో'లైలతుల్ ఖద్ర్' అన్వేషణలో అధికంగా ఆరాధనలు చేస్తారు. లైలతుల్ ఖద్ర్ అంటే అత్యంత అమూల్యమైన రాత్రి అని అర్థం. ఉపవాసం పాటించడంవల్ల పేదవాళ్ళ ఆకలి బాధలు అర్థమవుతాయన్నారు. సంపన్నులకు, ముప్పూటలా సుష్టుగా తినేవారికి నిరుపేదల ఆకలికేకలు వినబడవు. అలాంటివారు గనక ఉపవాసం పాటించినట్లయితే ఆకలి బాధ ఎలా ఉంటుందో వారికీ తెలుస్తుంది. తద్వారా పేదసాదలను ఆదుకోవడం, వారికి పట్టెడన్నం పెట్టడం ఎంతగొప్ప పుణ్యకార్యమో వారు అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారు.

## పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)**

–జిల్లా వ్యాప్తంగా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలు అయినా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పంచాయతీ, నీటిపారుదల, రెవెన్యూ శాఖ ల అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కొరకు సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియ నిర్వహించాలని, నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు ఆయా శాఖల సిబ్బంది కి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటినీకోసం ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీ ల సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి వనరులు బఫర్ జోన్ , ఎఫ్ టి ఏ లలో ఉండవద్దన్నారు. లేఅవుట్ క్రమబద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరి పాటించాలని, అప్రోచ్ రోడ్, ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా పరిశీలన చేయాలన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు ముందుగా పెండింగ్ దరఖాస్తుల లొకేషన్ ను గుర్తించాలన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి రెండు వారాల్లో పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసేలా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ను ఆదేశించారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో తక్కువ సంఖ్యలో ఉన్న దరఖాస్తులను రెండు రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆర్డివోలు మధు, దామోదర్ రావు ను ఆదేశించారు.

# ఆర్ఓబి పై ప్రమాదాలను నియంత్రించేది ఎవరు?



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):–**

ప్రమాదాలకు నిలయంగా మారిన ఆర్వో బ్రిడ్జిపై ప్రమాదాలను నియంత్రించేది ఎవరని? మండల ప్రజలు సంబంధిత అధికారులను ప్రశ్నిస్తున్నారు. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం కూడలి ప్రాంతం నుండి ఆర్వో బ్రిడ్జి ఎగువ నుండి దిగువ ప్రాంతం వరకు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో రాత్రివేళలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల ఆర్వో బ్రిడ్జిపై రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు రోడ్డుప్రమాదాలకు గురై తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్నారు. మండల కేంద్రమైన బోనకల్ లోని స్థానిక రైల్వే గేటు పై గత 2009లో ఆర్వో బ్రిడ్జిని నిర్మించారు. దీంతో బోనకల్, బోనకల్ స్టేషన్ ప్రాంతం వాహనాల రాకపోకలకు సంబంధించి రెండు భాగాలుగా విడిపోయాయి. విజయవాడ, హైదరాబాదు, కొత్తగూడెం, మణుగూరు నుంచి భారీ వాహనాలతో పాటు కార్లు, బస్సు సర్వీసులు నిత్యం బోనకల్ ఆర్వో బ్రిడ్జ్ మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఈ మార్గం వద్ద ఉన్న కూడలి నుంచి వేరువేరు ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు. బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే గ్రామానికి వెళ్లే రోడ్డు, ఆర్వో బ్రిడ్జికి రెండు వైపులా సర్వీస్ రోడ్డు, వైరా – జగ్గయ్యపేట ప్రధాన రహదారి మార్గం ఒకటే చోట కలుస్తుండడంతో వాహనదారులకు ప్రమాదాల గండం పొంచి ఉంది. 8 సంవత్సరాల క్రితం ఈ మార్గం వద్దనే జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వేగంతో వస్తున్న వాహనాల వలన సర్వీస్ రోడ్లు బోనకల్ గ్రామం నుంచి రోడ్డుపైకి చేరుకునే వారి ప్రయాణం నరకయాతనంగా మారింది. ఆర్ అండ్ బి అధికారులు ఇప్పటికైనా రోడ్డుప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు భావిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేదు. ప్రజా ప్రభుత్వంలోనైనా రింగు ఏర్పాటు చేయాలని వాహందారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**- విద్యుత్ సౌకర్యం, మెట్లు ఏర్పాటు చేయాలి...**

ఆర్వో బ్రిడ్జికి విద్యుత్తు సౌకర్యం,మెట్లు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు రాత్రి వేళలో ప్రయాణికులు ఈ మార్గం నుంచి ప్రయాణించడానికి నానా అవస్థలు పడుతున్నారు. ఆర్ఓబి ప్రవేశం వద్ద ప్రమాదాలను నివారించడానికి తాత్కాలికంగానైనా హోర్డింగులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు ఆర్ అండ్ బి అధికారులు స్పందించి తక్షణమే ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఖమ్మం నగరంలో పేరుకు నెంబర్ వన్

**ఖమ్మం , సూర్య టౌన్ న్యూస్–** ఖమ్మం మహానగరంలోని పేరుకు నెంబర్ వన్ కార్పొరేషన్ గా ఉన్న కైకొండాయిగూడెం ఒకటో డివిజన్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా నెలకొన్నది.పేరుకు నెంబర్ వన్ కార్పొరేషన్ తప్ప అభివృద్ధిలో మాత్రం శూన్యం అని ఆ ప్రాంతవాసులు తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు కైకొండాయిగూడెం ఒకటో డివిజన్లోని ప్రధానంగా రైల్వే కాలనీలో అనేక రోడ్లు నిర్మాణం లేక అద్వానంగా రోడ్లు ఉండటంతో పాటు సైడ్ డ్రయిన్లు లేక ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా గుంతలుగుంతలుగా ఉన్న రోడ్లతోపాటు సైడ్ డ్రైన్లో లేక మురుగునీరు చేరి ఇండ్లలో నుంచి వచ్చినటువంటి వ్యర్థపు నీరు బయటికి రావటంతో సైడ్ నిర్మాణాలు చేపట్టగా ఒకే చోట నీటి గుంట గా ఏర్పడి దుర్గంధం వెదజల్లడంతో దోమలు వ్యాపించి ప్రజలు తీవ్రమైనటువంటి అనారోగ్యాలకు గురవుతున్నారని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయని ప్రచారం జరుగుతున్నప్పటికీ నేటి వరకు పనులు ప్రారంభించకపోవడంతో ప్రజల్లో తీవ్రమైనటువంటి విమర్శలు ఎదురవుతున్నాయి.అన్నీ ఉన్న అల్లుడు నోట్లో..చని అన్న చందాగా..పరిస్థితి నెలకొన్నదని రైల్వే కాలనీవాసులు తీవ్ర మనోవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికార పార్టీ అయినప్పటికీ ఈ ప్రాంతం పాలేరు నియోజకవర్గంలో భాగం కావడంతో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిద్యాం వహించటంతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంత వాసులు తమ గెలుపులో కీలక పాత్ర పోషించారు.అయినప్పటికీ ఈ ప్రాంతం ఖమ్మం కార్పొరేషన్ లోనే నెంబర్ వన్ ఒకటో డివిజన్ కావటం అభివృద్ధిలో మాత్రం కొన్ని ఏరియాల్లో తప్ప మిగతా ప్రాంతాల్లో ప్రధానంగా రైల్వే కాలనీలోని,1,2,3,4,తదితర రోడ్లు గోతులు ఉండటంతోపాటు సైడ్ డ్రైన్లో లేక ఆ ప్రాంతంలో నివసిస్తున్న అటువంటి ప్రజలు రాత్రి సమయంలో ఆరు బయటకు రావాలంటేనే తీవ్రమైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన చెత్తాచెదారం పారిశుద్ధ చర్యలు సరిగా చేపట్టక ఈ ప్రాంత అభివృద్ధి పై సరిగా అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ నాయకులు కానీ దృష్టి సారించక మారుమూల ప్రాంతాలను తలపించే విధంగా అభివృద్ధికి ఆమేడ దూరంలో ఉండటంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్రమైనటువంటి ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు.కార్పొరేషన్ ఎన్నికలు మరికొద్ది రోజుల్లోనే జరగనుండటంతో రానున్న కాలంలో పోటీ చేసే అభ్యర్థులకు ఈ ప్రాంత ప్రజల నుండి తీవ్రమైనటువంటి నిరసన వ్యక్తం అవకాశాలు మెండుగా ఉన్నాయని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇంటి పన్ను వాటర్ పన్ను అనేకమైనటువంటి ప్రభుత్వ పరంగా అన్ని పన్నులు వసూలు చేసి విద్యుత్తు బిల్లులు విపరీతంగా వసూలు చేస్తూ ప్రభుత్వ పరంగా అన్ని రకాల పన్నులు విధిస్తూ ఈ ప్రాంతం నుండి భారీ స్థాయిలో నిధులు సేకరిస్తున్నటువంటి అధికారులు ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడం సరైనది కాదని ఈ ప్రాంత ప్రజలు వారు తీరు పట్ల తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పక్క కార్పొరేషన్ పరిధిలోని వార్డుల్లో పారిశుద్ధ్య చర్యలు సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లు నిర్మాణం వేగవంతంగా జరుగుతున్నప్పటికీ కేవలం కైకొండాయిగూడెం ఒకటో డివిజన్లోని రైల్వే కాలనీ పరిస్థితి అద్వానంగా ఉండటం లక్షలాది రూపాయల వేచించి ఇండ్లను కొనుగోలు చేసినటువంటి ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర ఆవేదనను కలిగిస్తుందని వారు తెలియజేస్తున్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు కార్పొరేషన్ అధికారులు ఈ ప్రాంత నాయకులు దృష్టి సారించి ఈ ప్రాంతా అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి వెంటనే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# మార్కెట్ యార్డు సెక్యూరిటీ గార్డు ను వేధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. సిఐటీయు.



ఇల్లందు టౌన్,సూర్య( (మేజర్ న్యూస్ )
-వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇల్లందు సెక్యూరిటీ గార్డ్ ఎం సదానందం ను గ్రేడ్ 3 కార్యదర్శి అయినా నరేష్ కుమార్ వేధింపులు తాళలేక ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడం జరిగిందని ఈ సంఘటనపై విచారణ చేపట్టి నరేష్ కుమార్ వేధింపు చర్యలను అరికట్టి గార్డు సదానందం కు న్యాయం చేయాలని లేనిపక్షంలో సిఐటియు నాయకత్వం ఆందోళన ఉధృతం చేస్తామని ఆ సంఘం హెచ్చరించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు రాష్ట్ర నాయకత్వం ఇల్లందు మార్కెట్ కమిటీకి వెళ్లి సదానందం ను పరామర్శించారు. ఆయన ఆరోగ్యం పట్ల డాక్టర్ తో సంప్రదించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సెక్యూరిటీ గార్డ్స్ మొత్తం అండగా ఉంటామని సీఐటీయూ నాయకత్వం ధైర్యంగా ఉండాలని కోరారు. నరేష్ కుమార్ గ్రేట్ 3 సెక్రటరీ ప్రవర్తన పై విచారణ చేపట్టి సదానందం కు తగు న్యాయం జరిగేలా చూడాలని, సదానందం పై వేధింపులకు గురి చేసిన అధికారిని సస్పెండ్ చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డీ ఎం ఓ కు వినతిపత్రం అందజేశామని వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సారిక రాము ,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబిలు పాల్గొని మాట్లాడుతూ మార్కెట్ యార్డు సెక్యూరిటీ గార్డుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ పోరాడుతున్నదని,ఇల్లందు గార్డు సదానందం కు అండగా సంఘం ఉన్నదని ఆయనకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ,ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ మహమూద్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సీహెచ్.లక్ష్మయ్య ,రాష్ట్ర నాయకులు మునీర్, ఎస్.రమేష్ ,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జి. వెంకటనారాయణ. జనార్ధన్, రాములు,ఇల్లందు మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్స్ ఎస్. మోహన్ రావు, పి.హరికృష్ణ, ఏ .కార్తీక్, బి. రమేష్, సిహెచ్.విజయ్ంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బోటింగ్ ప్రాంతంలో పార్క్ ఏర్పాటు చేయాలి



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలో గల ప్రసిద్ధి చెందిన తుమ్మల చెరువు నందు పర్యాటక శాఖ ప్రాంతంలో పార్కును ఏర్పాటు చేయాలని అశ్వాపురం రేంజ్ ఆఫీసర్ సిద్ధ బోయిన రమేష్ ని కలిసిన మండల ఆదివాసీ నాయకులు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ , మన నియోజకవర్గంలో బోటింగ్ లేకపోవడం ఆదివారం, సెలవు దినాల్లో పారిశ్రామిక ప్రాంతం అయినా బి టి పి ఎస్, భద్రాచలం పేపర్ బోర్డ్, బారాజల కర్మాగారం , ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారు. ఇతర ప్రాంతాల నుండి బోటింగ్ కు వచ్చిన పర్యాటకులకు విశ్రాంతి తీసుకోవటానికి చిన్నారులు ఆడుకోవటానికి అటవీశాఖ వారు పార్కు ఏర్పాటు చేయాలని మండల ఆదివాసీ సంఘాల నాయకులు కోరారు.

## అప్పారావుపేట ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీని సందర్శించిన జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) అప్పారావుపేట పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి శనివారం సందర్శించారు ఈ సందర్భంగా పామాయిల్ ప్లాంట్ లో జరుగుతున్న పనులను పరిశీలించారు జరుగుతున్న పనులలో ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్త వహించాలని ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ కు సూచించారు ఈ కార్యక్రమంలో మేనేజర్ తో పాటు ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.



## కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో పర్యటించిన . డైరెక్టర్.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ %డ% ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పని స్థలాలను సందర్శించి, అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి , రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.యం వి.కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారని తెలిపారు. అనంతరం మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి , రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, బొగ్గు ఉత్పత్తి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా, ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, ఉపరితల గనుల్లో ఎండా తీవ్రత ఎక్కువగా ఉన్నందున, ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జియం ఎన్విరాన్మెంట్ సైదులు, జియం (ఎస్టేట్) రాధాకృష్ణఎస్ ఓ టు జీఎం రామస్వామి, పి.ఓ కే.ఓ.సి. గోవింద రావు జే.కే ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు, మేనేజర్ పూర్ణచందర్, సౌరభ్ సుమన్, క్యాలిటీ మేనేజర్ కె. రామదాస్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి , అధికారులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రిక విడుదల చేసిన ఆలయ కమిటీ

అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)- మొండికుంట గ్రామంలో ఈనెల 9వ తారీఖున నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న రామాలయం మరియు లక్ష్మీ గణపతి ఆలయం, శివాలయం, ఆంజనేయస్వామి ఆలయం వంటి ఉపాలయాలతో నవగ్రహ మండపంతో అత్యద్భుతంగా రూపుదిద్దుకున్న రామాలయంలో ప్రతిష్టాపన మహోత్సవాలు మార్చి 4వ తారీఖు నుండి 9వ తారీకు వరకు పూజారి కార్యక్రమాలు నిర్వహించుకుని మార్చి 9 వ తారీకు ప్రతిష్టాపనకు ముహూర్తం ఖరారైన సందర్భంగా ఈరోజు ఆలయ ప్రాంగణంలో ఆహ్వాన పత్రికను ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ మర్రి మల్లారెడ్డి ఆలయ కమిటీ గ్రామ పెద్దల సమక్షంలో విడుదల చేశారు. అత్యంత సుందరంగా ముస్తాబై మార్చి 9న ప్రతిష్టాపన కార్యక్రమం చేసుకుంటున్నందున భక్త మహాశయులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అనంతరం నిర్వహించే మహా అన్నదానం కార్యక్రమంలో తీర్థప్రసాదాలు స్వీకరించి విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్త మహాశయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భద్రాచలం వరకు రైల్వే స్టేషన్ పొడగించాలి

-మాల మహానాడు జిల్లా జనరల్ సెక్రటరీ పౌల్ రాజు..



భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్):- భద్రాచలం వరకు రైల్వే లైన్ పొడిగించాలని భద్రాద్రి జిల్లా మాల మహానాడు జనరల్ సెక్రటరీ అల్లాడి పౌల్ రాజు ప్రభుత్వాన్ని కోరారు.. రైల్వే నిర్మాణం పూర్తి అయితే సూదురా ప్రాంతాలనుండి భద్రాద్రి రామున్ని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ప్రయాణం సౌకర్య వంతం గా ఉంటుందని అన్నారు. ఈ రైల్వే పొడగింపుకు స్థానిక “ఎంపీ పోరిక బాలరాం నాయక్ “ భద్రాచలం అభివృద్ధి కోసం కృషి చేయాలని, ఆయన కోరారు.

## 14 వ నెం.అంగన్వాడీ కేంద్రంలో కటకం సత్యేందర్ కుమార్ జన్మదిన వేడుకలు




ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్ జన్మదిన వేడుకలను శనివారం నాడు 14వ నంబర్ బస్తి అంగనవాడి కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. జన్మదినాన్ని పురస్కరించుకొని సత్యేంద్ర కుమార్ ఉదయాన్నే గోపూజ, వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు, ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు, పండ్లు, బ్రెడ్ వితరణ చేసిన అనంతరం స్థానిక 14వ నెంబర్ బస్తీలో గల అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పలకలు, బలపాలు, బిస్కెట్ ప్యాకెట్లను వితరణ చేయగా అంగన్వాడి టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు సత్యేంద్ర కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు, ఆర్యవైశ్య మహాసభ మహిళా ఉపాధ్యక్షు లు కటకం అలేఖ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ రోహిణి, అంగన్వాడీ టీచర్ అక్కిరాజు శారద తో పాటు ఇతర స్కూల్ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇల్లందు శ్రీ చైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సభ

ఇల్లందు, సూర్య(మేజర్ న్యూస్)-స్థానిక శ్రీ చైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల వీడ్కోలు సభ ను శుక్రవారం నడు ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సపాల్ రామలింగేశ్వరరావు, మైనారిటీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ముదాసిన్ హుస్సేన్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులలో కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిదులుగా జి.అప్పారావు, చైతన్య జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల చైర్మన్ పత్తి శ్రీనివాస్ అతిథులుగా పీ.హేమలత, కె.వెంకట స్వామి లు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) –పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 21నుండి ఏప్రిల్ 4వరకు ఉదయం 9గంటల 30నిమిషాల నుండి మధ్యాహ్నం 12గంటల 30నిమిషాల వరకు జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 73 పరీక్షా కేంద్రాల్లో 12,282 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షలను నిస్పక్షపాతంగా నిర్వహించేందుకు 73 చీఫ్ సూపరిడెంట్స్, 5 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 7 రూట్ ఆఫీసర్స్, 73 డిపార్టుమెంటల్ ఆఫీసర్స్,26 సెంటర్ కస్టోడియన్స్, 73 సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు ప్రశ్నాపత్రాల రవాణా,పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిల్స్‌ను పోస్టాఫీసులకు తరలింపు భద్రంగా జరిగేలా బందోబస్తు ఏర్పాటు చేయాలాని పోలీస్ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, మరుగుదొడ్ల సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పరీక్ష కేంద్రాల్లో పారిశుధ్య పనులను చేపట్టాలని,ఇందుకు మునిసిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేసి, మాల్ ప్రాక్టీసులను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో ఆశాలను, ఎ ఎన్ లను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశం లో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, విద్యుత్ శాఖ అధికారి మహేందర్, పోలీస్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంతోషంగా, ఉత్సాహంగా ముస్లింలు స్వాగతం పలికేనెల రమజాన్ నెల

**– ఎండి ఫాతిమా రజాక్**



చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )– ముస్లింల ఇళ్లల్లో నూతన కళ, కోలాహలం సంతరించుకుంటుంది. తరావీహ్, సహరీ, ఇఫ్తార్ అనే పదాలు విరి విరిగా వినపడుతుంటాయి. రంజాన్ మాసం అల్లాహ్ తరఫునుంచి లభించే ఒక వరం. ఇది ముస్లింలందరికీ ఆధ్యాత్మిక యాత్ర. రంజాన్ నెల శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా మనల్ని మెరుగుపరిచే సమయం. రంజాన్ నెలలో ఉపవాసం ఉల్లాసభరితమైన అనుభూతిని కలిగించటమే కాకుండా మానవత్వం, సహాయ సహకారాలు వంటి విలువలను పెంపొందిస్తుంది. శుభల మాసం రంజాన్ లో అల్లాహ్ కారుణ్యం లెక్కలేనంతగా ప్రసాదించబడతాయి. ఇంకా పుణ్యాలకు ఎన్నో రెట్లు ప్రతిఫలం లభిస్తుంది. ఉపవాసం అంటే కేవలం ఆకలి, దప్పికలు భరించటమే కాదు, సహనం, దైవభీతి, ఉత్తమ గుణగణాలను వృద్ధి చేసుకోవటం. ఈ నెలలో ముస్లింలందరూ కేవలం ఫర్జ్ అంటే తప్పనిసరి ఆరాధనలే కాక నఫిల్ అంటే అదనపు ఆరాధనలైన తరావీహ్, ఎతేకాఫ్, సదఖా వంటివి అధికంగా చేస్తూ ఉంటారు. ఎందుకంటే అల్లాహ్ ప్రసన్నత భాగ్యం లభించాలని. అయితే ఈ ప్రయాణం కొందరికి సవాలు కూడా కావచ్చు. శరీరానికి ఒక పరీక్షగా అనిపించినా, అది మన మనోబలాన్ని పెంచుతుంది. రోజంతా భోజనం లేకుండా ఉండటం కష్టంగా అనిపించినా, దీనివల్ల మన ఆరోగ్యం పై కూడా మంచి ప్రభావం పడుతుంది. శరీరంలోనే టాక్సిన్లు బయటకు వెళ్లి కొత్త శక్తి ఉత్పన్నం అవుతుంది.ఇక మనం సామాజిక బాధ్యతల గురించి ఆలోచిస్తే రంజాన్ లో ముస్లింలు పెద్ద ఎత్తున బీదవారికి, అవసరమైన వారికి సహాయం చేస్తారు. ఇంకా జకాత్ (దానం) ఈ నెలలో ప్రధానంగా అమలవుతుంది. ఇది కేవలం ధనవంతులకు మాత్రమే కాకుండా ప్రతి వ్యక్తికి ఓ పాఠంగా నిలుస్తుంది. సహాయం చేయటం మన మానవత్వపు కీలక భాగమని. ఖురాన్ బోధనల ప్రకారం ఉపవాసం ఉండే శక్తి లేనివారు ఒక బీదవానికి రెండు పూటలా భోజనం పెట్టమని ఆజ్ఞ ఇచ్చి, మానవత్వాన్ని నిరూపించింది. ఉపవాసం ఉండే శక్తి గల వారు మాత్రం తప్పనిసరిగా ఉపవాసం ఉండమని ఆజ్ఞ ఇవ్వ బడింది. ఉపవాసంలోని ఏమన్నా పొరపాట్లు దొర్లి ఉండవచ్చని దాని నిర్మూలనకు ఫిత్రా దానం చేయమని, సమాజంలోని బీదవారు కూడా సంతోషంగా పండుగ చేసుకునే అవకాశాన్ని కల్పించారు. అంతిమ దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం.ఈ పవిత్ర నెలలో మనం కేవలం తినే వాటిని మానుకోటమే కాదు, మన ఆలోచనలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి, మన మాటలు, మన చర్యలు మన హృదయం కూడా. ఇలా సమాజంలోని ప్రతి ఒక్కరూ మంచితనంతో, స్వచ్ఛతతో జీవించేటట్లు వాతావరణం కలిగి ఉండటం.అంతిమంగా రమజాన్ అనేది మతపరమైన ఆచారాలు పాటించేందుకు మాత్రమే కాదని మనం గుర్తించాలి. ఇది మన జీవన శైలిని మార్చి మనలోని మంచితనాన్ని వెలికి తీసే ఒక అద్భుతమైన అవకాశం. ఇది మనం చేసే ఒక ఆధ్యాత్మిక యాత్ర. దీనిని ఒక ఛాలెంజ్ గా కాకుండా ఒక దివ్య ప్రయాణంగా స్వీకరిస్తే, మన మనసు, ఆత్మ రెండు మానవత్వంతో నిండి ఉంటాయి.

# తాటిపల్లి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**కొత్తగూడెం మున్సిపాలిటీ ,సూర్య (మేజర్ న్యూస్ )–** స్థానిక కొత్త గూడెం లోని కూలి లైన్ లోని "సరస్వతి శిశు మందిరం " లో వుంది మంది విద్యార్థులకు లక్ష రూపాయల విలువైన నూతన వస్త్రాలు పంపిణీ చేయటం జరిగింది.ఈ సందర్భంగా మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, సంపాదించిన సంపద నుంచి నిరుపేద హక్కును తీయడం ద్వారా సంపదలో శుభాలూ చేకూరుతాయి అని అన్నారు. గత ఇరువై సంవత్సరాల నుండి అనేక మంది నిరుపేద విద్యార్థులకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్న తాటి పల్లి సేవ ట్రస్టు ను అభినందించారు.తాటిపల్లి సేవా ట్రస్ట్ కార్యదర్శి తాటిపల్లి రోహిత్ మాట్లాడుతూ తమ తాత తాటిపల్లి లక్ష్మీ నారాయణ స్థాపించిన ట్రస్ట్ ద్వారా ఆయన ఆశయాలకు అనుగుణంగా సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లి రాజేశ్వరరావు, నాగభూషణం, స్కూల్ ప్రిన్సిపాల్. స్రవంతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తుల విశ్వాసం మాటు న పూజారుల దోపిడి

**– రామయ్య భక్తుల మనోభావాలను కాపాడండి..**

**– భద్రాచలం ఎమ్మెల్యేకు సామాజిక కార్యకర్త కర్నే రవి వినతి పత్రం అందజేత...**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ ):– కోదండ రాముడు, అయోధ్య రాముడు, జానకి రాముడు అని, ఆ శ్రీరామచంద్రమూర్తిని భక్తులు ఆర్తితో పిలుచుకునే భద్రాచల క్షేత్రంలో భక్తులను విశ్వాసం మాటు న కొందరు పూజారులు నిలువు దోపిడి చేస్తున్నారని, ప్రముఖ సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి అన్నారు. రామయ్య భక్తుల మనోభావాలను కాపాడాలని కోరుతూ.. శనివారం ఆయన భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావును ఆయన క్యాంప్ కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు.పవిత్ర గోదావరి తీరంలో జరిగే పిండ ప్రధానలకు వచ్చే భక్తులను ఆసరాగా చేసుకొని కొంతమంది దేవాలయ అధికారులు, పూజా రులు ఓ సంఘంగా ఏర్పడి వారి వద్ద నుండి ఐదు వేల రూపాయలు నుంచి, ఇరవై వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, అలాగే అస్తికలు గోదావరి కలపాలంటే మరో పూజ,మరో రేటు అంటూ పిండ ప్రధాన క్రతువు భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పూజారుల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతోందని, భద్రాద్రిలో దళారుల బెడద ఎక్కువగా ఉందని, ఆయన ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం రవి మాట్లాడుతూ..భక్తులను దోపిడీ చేస్తున్న పూజారులు,దేవస్థానం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తాను చేసిన విజ్ఞప్తిపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సానుకూలంగా స్పందించారని తెలిపారు.భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఏ చర్యను కూడా ఉపేక్షించేది లేదని ఎంమ్మెల్యే స్పష్టం చేశారని, దేవస్థాన అధికారులతో మాట్లాడి తక్షణమే విచారణ జరిపి, బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎమ్మెల్యే తనకు స్పష్టమైన హామీ ఇచ్చారని రవి పేర్కొన్నారు.

## తెల్ల రేషన్ కార్డు ఉందా...?

**లేబర్ ఇన్సూరెన్స్ పొందవచ్చు**

**బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– మీకు తెల్ల రేషన్ కార్డు ఉందా..? అయితే మీరు లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కూడా పొందవచ్చు. ఐదేళ్లకు కలిపి చెల్లించాల్సింది కేవలం రూ. 110 మాత్రమే. ఈ కార్డు ఉంటే అనేక ప్రయోజనాలు పొందవచ్చునని కేంద్రం ఇచ్చే ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీదేవి పల్లి మండల బిజెపి అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ తెలిపారు. శనివారం జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. కార్డు పొందటం ఎలా..? దాని వలన లభించే బెనిఫిట్స్ వివరాలను వివరించారు .లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కావాలంటే...తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ లేబర్ ఇన్సూరెన్స్ కార్డును పొందవచ్చు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం ఈ అవకాశం లేదన్నారు. ఏడాదికి రూ.22 మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని, ఐదు సంవత్సరాలకు కలిపి ఒకేసారి ఈ డబ్బులను చెల్లించాలని, మొత్తం రూ. 110 అవుతుందని తెలిపారు.18 నుంచి 55 ఏళ్ల వయసు ఉన్న స్త్రీ, పురుషులు అర్హులనో అన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జిరాక్స్ జత చేయాలి. బ్యాంకు చలానా జత చేసి జిల్లా లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలి.దీని వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయి. పాలసీదారు సహజ మరణం పొందితే రూ. 1,30,000 అందుతాయి. అలాగే ప్రమాద వశాత్తూ మరణం జరిగే రూ. 6,00000 ఇన్సూరెన్స్ అందుతుందని వివరించారు.ఒక ఇంట్లో ఇద్దరు అడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా రూ. 30,000లు అందుతాయి. ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు రూ. 30,000 చొప్పున వచ్చే అవకాశం ఉంది. ఈ లేబర్ ఇన్సూరెన్స్ కోసం మండలంలోని కార్మిక అధికారిని (లేబర్ ఆఫీసర్) మీ దగ్గరలో ఉన్న బిజెపి కార్యకర్తలను సంప్రదించాలని కోరారు. ఈ పథకంలో కార్మికులు మాత్రమే అనుకుంటారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులు అవుతారని తెలిపారు. వెంటనే మండలంలోని లేబర్ ఆఫీసర్ ని సంప్ర దించాలని, లేని పక్షంలో మండల బిజెపి కార్యాలయంలో సంప్రదించి వెంటనే లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కోసం బిజెపి లక్ష్మీదేవి పల్లి మండల కార్యాలయానికి, . ఈ సెల్ 8074355572 సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లారపు శ్రీనివాస్ రావు రావుల రాము. శివాజీ. కవిత రఘు. అరుణ. రాజేష్. పవన్ కళ్యాణ్. వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మిత్రునికి చివరి వీడ్కోలు

**– సీనియర్ నాయకుడు స్వర్గీయ గాదే.సత్యం దహన సంస్కారాలలో పాల్గొని తన ప్రియ మిత్రునికి వీడ్కోలు పలికిన మంత్రి తుమ్మల.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ రాజకీయ నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు సొసైటీ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ మంత్రి తుమ్మల కు ప్రియమైన మిత్రుడు గాదే సత్యనారాయణ అనారోగ్యానికి గురై శుక్రవారం హైదరాబాదులో మర ణించారు. శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు ఆయన పార్థివ దేహాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసీ గాదే.సత్యం దహన సంస్కారాలలో పాల్గొని తన ప్రియ మిత్రునికి వీడ్కోలు పలికినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కింద పడి 6 సంవత్సరాల బాలుడు మృతి



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**
తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం గ్రామం నందు ఈ రోజు ఉదయం నల్లగట్టు ఉపేందర్ కొడుకు నల్లగట్టు రోహిత్ (6) సంవత్సరాలు, ట్రాక్టర్ మీద కూర్చొని ఉండగా ఇంజన్ కు ఉన్న తాళం తిప్పడంతో సడన్ గా ట్రాక్టర్ స్టార్ట్ అయ్యి ముందుకు కదలడంతో భయంతో ట్రాక్టర్ మీద నుండి కిందకు దూకడంతో ట్రాక్టర్ వెనుక చక్రాల కింద పడి తలకు బలమైన గాయం కావడంతో తల్లిదండ్రులు వెంటనే తిరుమలాయ పాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. వైద్యులు పరీక్షించి బాలుడు మృతి చెందినాడు అని తెలి పారు. బాలుడి తండ్రి ఉపేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు ప్రారంభించిన తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్.

# పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట

**–భక్తి శ్రద్దలతో హెూమాలు, అభిషేకాలు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి (కారేపల్లి మార్చి 1) మండల కేంద్రంలోని నూత నంగా నిర్మించిన మద్వి రాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విగ్రప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభమైనాయి. శనివారం ఆలయ వద్ద హెూమమండపంలో మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు. ప్రతిష్టించే ధ్వజస్థంభం, గోవిందమాంబ వీరబ్రహ్మేంద్రస్వామి వార్ల విగ్రహాలకు పంచామృత అభిషేకాలు చేశారు. ప్రముఖ వేదపండితులు దోనోజు పరిపూర్ణాచార్యులు ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాగశాలలో ఉపనిషత్ పారాయణం, చేశారు. స్వామివార్ల ప్రతిష్ట విగ్రహాలతో గ్రామోత్సవం జరిపారు. నిర్వహించారు. ఈ పూజలలో తుమ్మోజు రామమూర్తి– ధనలక్ష్మి, వేములూరి కోటాచారి–సుజాత, పోలోజు నరసయ్య చారి–కమలమ్మ, అబ్బనపురి వెంకటేశ్వర్లు–విజయ, తాటికొండ వెంకటాచారి–సత్యవతి దంపతులు పాల్గన్నారు. తేదిన ప్రతిష్టకు ప్రజాప్రతినిధులు, విశ్వబ్రహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు హాజరుకానున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# కబడ్డీ విజేతగా సూర్యాపేట నేతాజీ యూత్......

**–43 సంవత్సరాలుగా క్రీడలను ప్రోత్సహిస్తున్న నేతాజీ యూత్‌కు అభినందనలు వెల్లువ....**

**–విజేతలకు బహుమతులు అందజేత....**





**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–**
చింతకాని మండల పరిధిలోని నేరడ గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ప్రశాంతమైన వాతావరణంలో గత 45 సంవత్సరాలుగా నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహించడం హర్షించదగ్గ విషయమని నాయకులు భాగం హేమంతరావు అన్నారు. కాబట్టి పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. రాష్ట్రంలోనే 45 సంవత్సరాలుగా ఒక మారుమూల ప్రాంతంలో ఈ కబాడీ క్రీడలు నిర్వహించడం అది కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అత్యుత్తమ స్థాయిలో నిర్వహిస్తూ గ్రామీణ గ్రామీణ క్రీడల ను ప్రోత్సహిస్తున్న నేతాజీ నేతాజీ యువజన సంఘాన్ని ఆయన ప్రశంసించారు.మూడవ రోజు ఫైనల్ మ్యాచ్ క్రీడాకారులు ను పరిచయం చేసుకొని క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆయన కోరారు.రెండు రాష్ట్రాల కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతిని సూర్యాపేట జిల్లా నేతాజీ యూత్ సాధించగా రెండో బహుమతిని కొత్తగూడెం అకాడమీ మూడో బహుమతి ఖమ్మం అకాడమీ నాలుగో బహుమతి గుంటూరు ఐదవ బహుమతి రంగారెడ్డి ఆరో బహుమతి వరంగల్ ఏడవ బహుమతి నాగిరెడ్డి మెమోరియల్ చిల్కూర్ 8 కృష్ణ క్లబ్ విజయవాడ తొమ్మిదవ బహుమతి బయ్యారం టీం లో సాధించాయి. లీగ్ లోకి వచ్చిన 9 టీంలు 36 మ్యాచులు ఎంతో ఉత్సాహంగా పలు గ్రామాల ప్రజల కేరింతల మధ్య కోలాహలంగా సాగాయి. మొదటి మొదటి బహుమతి జట్టుకు 50 వేల రూపాయలు రెండో బహుమతి 40000 మూడో బహుమతి 30000 నాలుగో బహుమతి 20000 ఐదో బహుమతి 15000 ఆరో బహుమతి 10000 ఏడవ బహుమతి 8000 8 వ బహుమతి 7000 9 వ బహుమతి 6000 ఈ విధంగా గెలిచిన క్రీడాకారులకు ప్రైజ్ మనీ తో పాటు దూసరి స్వామి జ్ఞాపకార్థం షీల్డ్ లను అందజేశారు.గత మూడు రోజులుగా రాష్ట్రస్థాయి పీఈటీల ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు అన్నారు. క్రీడాకారులకు ఉచిత భోజన వసతి కల్పించిన భవాని హాస్పిటల్స్ రవికుమార్ గారికి అలాగే వశిష్ట హాస్పిటల్ లక్ష్మణ్ మెడ నరసయ్య లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి కొండపర్తి గోవిందరావు జిల్లా కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్ సిపిఐ నాయకులు వేపూరి రవీంద్ర బాబు మండల కార్యదర్శి మల్లికార్జున చింతకాని ఎస్ఐ నాగుల్ మీరా నేతాజీ యూత్ అధ్యక్షులు నేతాజీ గోపాల్ రావు కమిటీ సభ్యులు పెరిక ప్రభాకర్ ఎస్కేప్ దస్తగిరి మట్ట రవి ఆది బాబి మట్ట వెంకట్రావు పాల్గొన్నారు.

# గమ్యం చేరని గమనం!

## రక్త మోడుతున్న రహదారులు ప్రమాదాల నివారణ చర్యలు పట్టని అధికారులు

**- ఖమ్మంజిల్లా తిరుమలయపాలెం మండల కేంద్రంలో నిత్యం ప్రమాదాలు**

**- తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జాతీయ రహదారి వెంబడి పర్మిషన్ లేకుండా షాపుల నిర్వహణ, దీనివల్ల న జనాభా రద్దీ, ట్రాఫిక్ అంతరాయం**

**- తిరుమలయపాలెం మండల కేంద్రంలో హైవే రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు లేదా బార్ గేట్లు ఏర్పాటు చేయాలి**







**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**
గమ్యం చేరని గమనం! రక్త మోడుతున్న రహదారులు ప్రమాదాల నివారణ చర్యలు పట్టని అధికారులు ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న పరిజ్ఞానంతో పాటు ప్రమాదాల జోరూ పెరుగుతోంది. రోడ్డు ఎక్కిన ప్రయాణికులు తిరిగి ఇంటికి చేరే వరకు ప్రాణాలకు భరోసా లేకుండా పోతోంది. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా పయనమైన కుటుంబీకులు ఇల్లు చేరే వరకు వారి బంధువులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇందుకు రహదారుల దుస్థితి, పెరిగిన రవాణా సౌకర్యాలు, వాహన చోదకుల నిర్లక్ష్యాలు, అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడమే కారణంగా చెప్పుకోవచ్చు

**రహదారులు ప్రమాదాలతో రక్తమోడు తున్నాయి..**

రోడ్డు పైకి వచ్చిన ప్రయాణికులు ఇల్లు చేరేవరకు తమ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకోవలసిన పరిస్థితి.. వాహనాలతో రోడ్డుపైకి వస్తే ఎటు వైపు నుంచి ఎలాంటి ప్రమాదం సంభ విస్తుందోనని ఆందోళన చెందాల్సిన దుస్థితి. జాతీయ రహదారులపై మరింత పెద్ద ఎత్తున ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఖమ్మం నుండి వరంగల్ జాతీయ రహదారులపై నిత్యం ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి. ప్రమాదాల్లో కొందరు ప్రాణాలు పోగొట్టుకుంటుండగా.. మరికొందరు గాయాలతో ఆస్పత్రి పాలవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో నిత్యం నాలుగు నుంచి ఐదు రోడ్డు ప్రమాదాల కేసులు నమోదవుతున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల్లోనే అత్యధికంగా ప్రాణాలు కోల్పోతున్నట్టు తెలుస్తోంది. అధిక వేగమే ఇందుకు కారణంగా అధికారులు పేర్కొంటున్నారు.

**ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి**

నిత్యం ఇదే ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి, అయినా అధికారులు ప్రమాదాల నివారణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు . ఇప్పటికైనా అధికారులు ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి లేదా బార్ గేట్లు ఏర్పాటు చేసి, ఇకనైనా అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# మా ఊరి రాజావారి చేపల చెరువులో లీలలు.....

**-పందిళ్ళపల్లి మత్స్యశాఖ సంఘంలో లుకలుకలు....**

**-మత్స్యశాఖ సంఘం సభ్యత్వాల పేరట బాధితుల నుంచి పాలకవర్గం వసూళ్ల పర్వం....**

**-వారసత్వం పేర్లు నమోదు చేయాలంటే 10000 కట్టాల్సిందేనట...!**

**-మత్స్యశాఖ సభ్యత్వాలు అమ్మకాలు కొనుగోలు ప్రక్రియ పట్టించుకోని అధికారులు...**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

ఇది మా ఊరి రాజావారి చేపల చెరువు కథ!ఒకప్పుడు మా ఊరి (పందిళ్ళపల్లి) చెరువు విస్తీర్ణం 170 ఎకరాలు ఉండేది రాను రాను ఆక్రమణదారులు చెరువు శంఖం భూములను మిగిలిన కొద్దిపాటి చెరువులో పందిళ్ళపల్లి అనంతసాగర్ బొప్పారం గాంధీనగర్ నాలుగు గ్రామాలకు చెందిన 148 మంది సభ్యులు చేపలు పెంపుకొని జీవనం సాగిస్తూ ఉంటారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వాలు కొత్తగా తీసుకొచ్చిన జీవోల ప్రకారం కేవలం ముదిరాజు కులస్తులకు మాత్రమే సభ్యత్వాలు ఉండాలని మిగతా కులాల వారికి సభ్యత్వాలు రద్దు చేయాలని ఆదేశాలు ఉండటంతో చాలాకాలంగా సభ్యత్వాలు ఉన్న వారు తమ జీవనాధాన్ని కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడిందని లబోదిబో అంటున్నారు కొందరు. ఆక్రమణకు గురవుతున్న చెరువు సింకం భూములను కాపాడడం దేవుడెరుగు కానీ ఇదే అదునుగా భావించిన కొందరు కొత్త సభ్యత్వం ఇస్తామంటూ డబ్బులు బాగానే వసూలు చేశారని గుసగుసలు వినిపిస్తు న్నాయి. అదేమని అడగగా ఖర్చులుంటాయి అధికారులకు ఇవ్వవలసిన అవసరం ఉంటుంది అని దాటవేస్తున్నారు డబ్బులు వసూలు చేసిన వారు. సభ్యత్వం ఇప్పిస్తారనే ఆశతో అప్పు చేసి మరి డబ్బులు ఇచ్చామని తమకు సభ్యత్వం ఇవ్వకపోగా తమ డబ్బులు ఖర్చు అయిపోయాయి అంటున్నారని బాధితులు వాపోతున్నారు. శనివారం రోజు పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్ సాక్షిగా ఫిషరీస్ ఏడి సమక్షంలో ఏర్పాటు చేసిన మత్స్య కార్మిక సంఘం సమావేశంలో గందరగోళం ఏర్పడింది. సంబంధిత అధికారి ఫిషరీస్ ఏడి శివప్రసాద్ ను ఇట్టి విషయమై వివరణ కోరగా కొత్త సభ్యత్వాల పేరిట డబ్బులు వసూలు చేసింది నిజమేనని దానికి వసూలు చేసిన వారు బాధ్యత వహిస్తారన్నారని అన్నారు. సభ్యత్వాలు అమ్మకాల విషయమై అటువంటి అవకాశం ఏమీ లేదని గ్రామంలో ముదిరాజ్ కులానికి చెంది అర్హత ఉన్నవారికి సొసైటీ తీర్మానం ద్వారా సభ్యులుగా అర్హత పొందడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కొత్త సభ్యత్వాల పేరిట డబ్బులు వసూలు చేసిన విషయం కమిషనర్ దృష్టిలో ఉందని మరి కొద్ది రోజుల్లో పై అధికారుల సూచన మేరకు చర్యలు ఉంటాయని అన్నారు. వారసత్వ సభ్యత్వాలు కావాలనుకున్నవారు వృత్తి నైపుణ్యం అర్హతలు ఉంటే సొసైటీకి ఎటువంటి నగదు చెల్లించకుండానే సభ్యత్వం పొందవచ్చని ఆయన అన్నారు.







## టాటా అల్ట్రా మారథాన్ 50కి.మీ రన్‌లో మెడల్ సాధించిన కానిస్టేబుల్ ను అభినందించిన పోలీస్ కమిషనర్

**-టాటా అల్ట్రా మారథాన్ 50కి.మీ రన్ లో మెడల్ సాధించిన కానిస్టేబుల్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.**

**ఖమ్మం (సూర్య బ్యూరో):** రాష్ట్రం, దేశంలో ఎక్కడ మారథాన్ నిర్వహించినా పాల్గొంటూ ప్రతిభ కనబరిచి పతకాలు సాధిస్తున్నట్లు ఖమ్మం ఏఆర్ కానిస్టేబుల్ పిల్లి రాజు తెలిపారు. ఈనెల 23వ తారీఖున పూనె సమీపంలోని లోనవాలా సయ్యాద్రి కొండలు నందు 800 మీటర్లు ఎత్తులో టాటా అల్ట్రా మారథాన్ రన్ 50 కిలోమీటర్లను 6గంటల 39 నిమిషాల్లో పూర్తిచేసి మెడల్ సాధించానని అన్నారు. సముద్రమట్టానికి 2400 అడుగుల ఎత్తులో అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో పరుగు మొదలు పెట్టిన రాజు.. రాత్రి సమయంలో తలకు టార్చిలైట్ పెట్టుకొని మరి అత్యంత ప్రమాదకరమైన కొండల మధ్యలో అటవీ ప్రాంతంలో పరుగులు తీసిండు. కఠినమైన పరిస్థుతుల్లో పరుగు పందెం కావడం, ఎత్తు పల్లాలు మధ్యలో పరిగెత్తడంతో మోకాళ్ళ మీద ఎక్కువ ఒత్తిడి పడుతున్నా, వాటిని అన్నింటినీ తట్టుకుంటూ టాటా ఆల్ట్రా మారాథోన్ రన్ ను పూర్తి చేశామని వెల్లడించారు. ఈ రన్ లో ప్రపంచ నలుమూలల నుండి అనేక మంది పాల్గొనటం విశేషం. అదేవిధంగా .. ఈ నెల 2వ తారీఖున ఆక్వా డెవిల్స్ ఆధ్వర్యంలో విజయవాడ నందు కృష్ణా రివర్ క్రాస్ ఈత పోటీలలో 1.5 కిలోమీటర్స్ ను 26 నిముషాలు 8 సెకండ్స్ లో రాజు ఈది పతకం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీ సుశీల్ సింగ్, ఏసీపీ నర్సయ, ఆర్ఐ అప్పలనాయిడు పాల్గొన్నారు.











## పేదలందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి

**– కూలీలను మోసం చేస్తున్న మోడీ బిజెపి ప్రభుత్వం**

**– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా బికేఎంయువర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** పేద కూలీలందరికీ ఉపాధి హామీ కార్డులు ఇచ్చి అందరికీ పనులు కల్పించాలని ఒక్కొక్క కుటుంబానికి రెండు వందల రోజులు పనులు కల్పించి 700 రూపాయలు కూలి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ డిమాండ్ చేశారు .ఉపాధి హామీ కూలీల కూలీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి కూలీల పొట్ట కొట్టేందుకు మోడీ బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని దీనిని కూలీల ఐక్యంగా తిప్పికొట్టాలని దండు ఆదినారాయణ కూలీలకు విజ్ఞప్తి చేశారు . బడ్జెట్లో ప్రతి సంవత్సరం నిద్రలో కోత పెడుతూ మట్టి పని చేసుకునే కూలీల పొట్ట కొడుతున్న మోడీ కూలీల ఉసురు తగలక మానదని ఆయన విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూమిలేనిఉపాధి హామీ కూలీలందరకు ఇస్తా మన 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని ఇప్పటికే 20 రోజులు పని చేయాలనే నిబంధనను పెట్టడం వల్ల అనేకమంది కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ఉపాధి హామీ పనికి ఇద్దరం ఆత్మీయ భరోసా కు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి సంవత్సరానికి ?12,000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సత్యనారాయణ ప్రసాద్ వెంకటేశ్వర్లు రాంబాబు వీరయ్య సతీషు సత్యవతి పద్మ రామలక్ష్మి రాములమ్మ వెంకటేశ్వర్లు సీత తదితరులు పాల్గొన్నారు.

## గాదె సత్యం మృతదేహానికి సంతాపం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ రాజకీయ నాయకులు మాజీ జడ్పి టిసి సభ్యులు సొసైటీ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ గాదె సత్యనా రాయణ అనారోగ్యానికి గురై శుక్రవారం హైదరాబాదులో మరణి ంచారు. శనివారం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆయన పార్థివ దేహాన్ని పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేశారు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు సండ్ర తో పాటు మాజీ ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బి ఆర్ ఎస్ నాయకులు దొడ్డ శంకర్రావు కనగల వెంకట్రావు, అమరవరపు కృష్ణారావు నరుకుల శ్రీను గాదే సురేష్ వల్లభనేని పవన్ పార్వతి నేను వేణు తదితరులు ఉన్నారు.

## గోల్లెన్న పహాడ్ పాఠశాలలో ఆట వస్తువుల పంపిణీ

**వైరాసూర్యమేజర్ న్యూస్ః**

వైరా లయన్స్ క్లబ్బు ఆధ్వర్యంలో వైరా మండలం మండల ప్రజా పరిషత్ గొల్లెన్న పహాడ్ హైస్కూల్ నందు పిల్లలకు ఆట వస్తువుల పంపిణీ కార్యక్రమం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వం ´రావు ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలో అందించారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు చొరవతో లయన్ పి ఎం జె ఎఫ్ మదన్మోహన్ రేపాల నల్గొండ వారి సౌజన్యంతో ఈ ఆట వస్తువులు పంపిణీ కార్యక్రమం స్కూల్లో అందించామని ఆయన తెలిపారు మదన్మోహన్ రేపాల సహకారంతో అనేక స్కూల్లో స్పోర్ట్స్ కిట్స్ అంగన్వాడి కేంద్రాల్లో ఆటో వస్తువులు అందించామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ సభ్యులు ఏడు నూతల బుచ్చి రామారావు సభ్యులు నల్లమోతు లక్ష్మీనారాయణ చెరుకూరు శ్రీనివాసరావు పాఠశాల అధ్యాపకులు బండారుపల్లి సరిత జి రామకృష్ణ వి శైలజ తిరుమలయ్య సాంబ చారి ఏం చంద్రశేఖర రావు పిల్లలు తదితరులు పాల్గొన్నారు



# ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలి....

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
-నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూ.డి.ఐ.డి. కార్డు దరఖాస్తు
-సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు డి.ఆర్.డి.ఓ. లు యూ.డి.ఐ.డి. జనరేట్ చేయాలి
-మార్చి 1 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి.... నూతనంగా యూ.డి. ఐ.డి. కార్డులు జారీ
-యూ.డి.ఐ.డి. కార్డులు దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగ పడతాయి
-యూనిక్ డిజేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి. నెంబర్ జనరేట్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.శనివారం రాష్ట్ర సెర్ప్ సి.ఈ.ఓ. డి. దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిజేబిలిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డు జారీ ప్రక్రియ, తీసుకోవాల్సిన చర్యలు, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రణాళికలు, తదితర అంశాలపై చర్చించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులతో మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయ పరిధిలో పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, మీసేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శు లకు, సీసీ లకు ఎంపీడీఓలకు, ఏడిఎం, సంబంధిత అధికారులకు యూ.డి.ఐ.డి. దరఖాస్తుల నమోదుపై అవగాహన, శిక్షణ అందించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారి సం యుక్తంగా పనిచేస్తూ ఈ శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజేబిలిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగు తుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయో గపడతాయని తెలుపుతూ, వీటిపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకో వాలని అదనపు కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారికి తెలిపారు. సదరం సర్టిఫికెట్ నుంచి యూ.డి.ఐ.డి. కార్డ్ జనరేట్ చేసిన తర్వాత యూ. డి.ఐ.డి. కార్డు చేరని దివ్యాంగులు ఎవరైనా ఉంటే సదరు వివరాలు సేకరించి రిపోర్ట్ చేయాలని అన్నారు. యూ.డి.ఐ.డి. కార్డ్ పై వైద్యులకు కూడా అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ. డిజబిలిటి నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు ఏర్పాటు సందర్భంగా దివ్యాంగులకు కుర్చీలు, త్రాగు నీరు వంటి వసతులు కల్పించాలని అన్నారు. ఆసుపత్రులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నూతనంగా అవసరమైన ప్రతిపాదనలు అందజే యాలని అదనపు కలెక్టర్ అధికాం లకు సూచి ంచారు. ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి. పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి. ఐ.డి. కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో చేయుత పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి. జనరేట్ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా పెండింగ్ ఎల్.ఆర్.ఎస్.దరఖాస్తులను పరిష్కరించాలి...

-అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి
-టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలి
-మండలాల్లో అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలి
-ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ, పరిష్కారంపై సంబంధిత అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన అదనపు కలెక్టర్ లు






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రణాళికాబద్ధంగా పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను మార్చి నెలాఖరు లోగా స్క్రూటినీ పూర్తి చేసి పరిష్కరించేలా చూడాలని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఎల్.ఆర్.ఎస్. పై సంబంధిత అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భ ంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ కోసం అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి బృందంలో నీటి పారుదల శాఖ అధికారి, రెవెన్యూ అధికారి, టౌన్ ప్లానింగ్, సంబంధిత అధికారులు ఉండాలని అన్నారు. మండలంలో అవసరమైన మేర లాగిన్ అందించడం జరుగుతుందని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేసు కొని ప్రతి రోజూ ఎన్ని దరఖాస్తులు స్క్రూటినీ జరుగుతుందో లక్ష్యాలు నిర్దేశించుకోవాలని అన్నారు. భూ క్రమబద్ధీకరణలో భాగంగా ప్రభుత్వ భూములలో, నీటి వనరుల ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో క్రమబద్ధీకరణకు అనుమతించరాదని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ధృవీకరణ చేయాలని, బృందంలో ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తును పూర్తి స్థాయిలో స్క్రూటినీ చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. తీసుకోవడం జరుగుతుందని అద నపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎల్.ఆర్.ఎస్. స్క్రూటినీ పూర్తి చేసుకుని ఆమోదించిన దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోపు ప్రభుత్వం అందించే రాయితీ వినియోగించుకునేలా చూడాలని అన్నారు. అనం తరం మండలాల వారిగా అదనపు కలెక్టర్ సమీక్షించి పెండింగ్ దరఖా స్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించి, సందేహాలను నివృత్తి చేసారు. ఈ సమావేశంలో డిపిఓ ఆశాలత, డిఎల్పీఓ రాంబాబు, ఖమ్మం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీయుల్లా, తహసీ ల్దార్ లు, ఎంపిడిఓ, నీటి పారుదల శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు, పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో యువతరానిదే కీలకపాత్ర - సీఐ మధు

– టీవీఎం పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోల సభ

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర పట్టణంలోని తేళ్ళ వసంతయ్య మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశం జరిగింది. ఈ వీడ్కోల సమావేశానికి మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మధు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు చక్కగా వ్రాసి 100% ఫలితాలు తీసుకురావాలని కోరారు. పాఠశాల స్థాయిలో మొదటి మెట్టైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు విజయవంతంగా పూర్తి చేస్తూ ముందుకు సాగుతూ, భావి భారత పౌరులుగా తమ బాధ్యతలు గుర్తెరిగి దేశాభివృద్ధిలో కీలకపాత్ర వహించాలని సూచించారు.అనంతరం పట్టణ పెద్దల దాతృత్వంతో పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని ఆశిస్తూ పరీక్షా సామాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మాధవరపు నాగేశ్వరరావు గ్రామ పెద్దలు పుల్లఖండం చంద్రశేఖర్, సిపిఎస్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, మాటూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కృష్ణవేణి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# రూరల్ మండలం పొన్నెకల్‌లో విషాదం

-ఉరి వేసుకొని యువతి ఆత్మహత్య

**ఢీ షోలో డాన్సర్ అభినే కారణమని సూసైడ్ సెల్ఫీలో పేర్కొన్న యువతి**

**ఖమ్మం (సూర్య బ్యూరో)**
ఖమ్మం రూరల్ మండలంలో విషాదం చోటుచేసుకుంది. తను ప్రేమిం చిన అబ్బాయి మోసం చేశాడని ఉరేసుకుని ఆత్మ హత్యకు పాల్పడింది. తనను ప్రేమించి తనతో కలిసి ఉంటూ ఇప్పుడు మరొ యువతిని పెళ్ళి చేసుకుంటున్నట్లు తెలుసుకుని మంగళగిరి కావ్యకళ్యాణి(24) చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.ఖమ్మం పట్టణం రమణ గుట్టకు చెందిన అభి (అభిలాష్) , వీడిఓస్ కాలనికి చెందిన కావ్యకళ్యాణి ఇదేళు ్లగా ప్రేమించుకుంటున్నారు మూడేళ్ళు ఖమ్మంలో అభి కుటుంబ సభ్యులతో కావ్యకళ్యాణి కలిసి వుంది.

గడిచిన రెండేళ్లుగా పొన్నేకల్లులోని తన అమ్మమ్మ ఇంట్లో కావ్యకళ్యాణితో కలిసి సహజీవం చేస్తున్నారు .ఇటీవల ఇద్దరి మధ్య పొడచూరిన బేదాభిప్రాయాలు రావడం తో తనతో కలిసి ఉంటూనే వేరే యువతిని పెళ్ళి చేసుకోవడానికి సిద్దపడి తనను వదిలించుకోవాలి చూస్తున్నాడని మనస్థాపన చెంది ఉరి వేసుకున్న ఆత్మ హత్యకు పాల్పడింది. నిందితుడుఖమ్మం పోలీసుల అదుపులో వున్నాడు. ఖమ్మం రూరల్ పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం...







**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**
మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 61వ వార్షికోత్సవాన్ని పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి, , మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ విచ్చేశారు. తొలుత వారు జ్యోతి ప్రజ్వలం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులు పాఠశాల ప్రారంభించిన నాటినుండి వచ్చిన సంక్షేమ నిధి వివరాలను చదివే వినిపించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మండల విద్యా వనరుల శాఖ అధికారి మాట్లాడుతూ ఎర్రగుంట పాఠశాలను 1964లో స్థాపించారని, అప్పటినుండి విద్యార్థులు ఎంతో మంది పాఠశాలలో విద్యనభ్యసించి పలు ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని, ఇతర దేశాల్లో స్థిరపడ్డారని వారందరూ ఇప్పటి విద్యార్థులకు ఆదర్శం అన్నారు. పదవ తరగతి విద్యార్థులు సమయ పాలనతో చదువుతూ మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత ఉన్నత చదువులకు తొలి మెట్టు అని, విద్యార్థు లందరూ మంచి గ్రేడ్ మార్కుల కోసం పాటుపడాలన్నారు. గత సంవత్సరం అత్యధికంగా గ్రేడ్ తెచ్చుకున్నా 10వ తరగతి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్, ఏఏబిసి చైర్మన్ సీత, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ లైన్ దాటితే వేటు తప్పదు..

## –మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**
కాంగ్రెస్ పార్టీ లైన్ దాటితే ఎవరి మీద అయినా వేటుపడక తప్పదని మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు అన్నారు. శనివారం అయినా ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ నల్గొండ–ఖమ్మం– వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు విద్యావంతులను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఎంతో కష్టపడి చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) గెలిపిస్తే ఆయన కులాల మధ్య చిచ్చు పెడుతూ విమర్శించినందుకు పార్టీ పెద్దలు సస్పెండ్ చేయడం ఎంతో హర్షింతదగ్గ విషయం అన్నారు. ఏ నాయకుడైనా పార్టీ విధి విధానాలు పాటిస్తూ గెలుపుకు పాటుబడిన విద్యావంతుల సమస్యల కోసం కృషి చేయాల్సింది పోయి, వ్యక్తిగత రాజకీయాల లబ్ధి కోసం పోరాటం చేసే వారికి ఏ పార్టీలోనైనా మనుగడ ఉండదన్నారు. పార్టీ క్రమశిక్షణ తప్పిన, ప్రోటోకాల్ పాటించక పోయిన సస్పెండ్ తప్పదని హెచ్చరించారు.

# పోదేం వీరయ్యకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

## – భద్రాచలం డివిజన్ కాంగ్రెస్ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్..



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):–**
కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన పోదేం కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని, భద్రాచలం డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరేల అరు ణ్ రాజ్ ప్రభుత్వాన్ని కోరారు.గత 30 సంవత్స రాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ 2018లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన పోదెం వీరయ్య ఆనాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఎన్ని ప్రలోభాలు వచ్చినా లొంగిపోకుండా పార్టీకి తన జీవితాన్ని అంకితం చేశారని కాంగ్రెస్ అధిష్టానం పోదెం వీరయ్య కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి న్యాయం చేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలందరూ పార్టీ మారుతున్న పోదెం వీరయ్య మాత్రం పార్టీ మారలేదని.అప్పటి టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంత ప్రలోభాలు పెట్టిన డబ్బు ఆశ చూపిన నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నా కన్నతల్లి అని ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఓర్చుకొని నిలబడి భద్రాద్రి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి హర్నిషలు కృషి చేశారని, నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉండి కాంగ్రెస్ పార్టీ ని ముందుకు నడిపించిన జనం మెచ్చిన జననేత పోదేం వీరయ్య అన్నారు..నేడు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడానికి కారణమైన పోదెం వీరయ్య కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి క్యాబినెట్ హోదా కల్పించాలని భద్రాచలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్ కోరారు.

# నేడు జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల మహాసభ

## –కార్మికులు పాల్గొనాలని కోరిన మండల కార్యదర్శి నరసింహారావు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆదివారం జరుగు భవన నిర్మాణ కార్మిక సంఘం 3వ మహాసభలను జయప్రదం చెయ్యాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి సిలివేరి నరసింహా రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలొ శనివారం భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా 3వ మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.మండల కార్యదర్శి నరసింహారావు మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కోట్లాదిమంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక కార్మిక పోరాటాలు నిర్వహించిందన్నారు.నాటి పోరాటాల ఫలితంగా కేంద్ర హెూం మంత్రి ఇంద్రజిత్ గుప్తా,ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి చతురాణా మిశ్రా ఆధ్వర్యంలో 1996 లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి బోర్డును సాధించుకోవడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రం భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న పథకాలు భవన నిర్మాణ కార్మికులకు కొంత మేరకే రక్షణగా ఉన్నాయని తెలిపారు.భవన నిర్మాణ కార్మికులకు పింఛన్,పిల్లలకు స్కాలర్షిప్,సొంత వసతి గృహం,ఇతర పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని కోరారు.కొత్తగూడెం జిల్లా కేంద్రం చుంచుపల్లి లొ జరుగు భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభలొ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, గుడిమెట్ల సీతయ్య,ఎస్ కె కరిముల్లా,నరసింహారావు, వెంకటేశ్వర్లు,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో

# మూడవ బహుమతి గెలుచుకున్న యస్ బి ఐ టి విద్యార్థులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
“ జాతీయ స్థాయి ఇన్నోవేషన్ ఛాలెంజ్ భారతదేశం 2047” అనే పోటీలో తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో మూడవ బహుమతి గెలుచుకోవడం తమకెంతో గర్వ కారణమని యస్ బి ఐ టి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. భారతదేశం 2047 పేరుతో నిర్వహించిన ఈ ఛాలెంజ్ విద్యార్థులకు ఆవిష్కరణ, వ్యవస్థాపకత (ఎంట్రప్రెన్యూర్షిప్) పై ప్రేరేపించి, ప్రోత్సహించేందుకు జాతీయ స్థాయిలో నిర్వహించారని ఈ పోటీలో విద్యార్థులు తమ ఆలోచనలను ప్రదర్శించడం మాత్రమే కాకుండా, అనుభవజ్ఞులైన పరిశ్రమ నిపుణులు మరియు ప్రొఫెషనల్ ఎంట్రప్రెన్యూర్స్ నుండి అభిప్రాయాలను స్వీకరించే అవకాశం పొందుతారని తెలిపారు. భారతదేశం నలుమూలల నుంచి ప్రఖ్యాత IIT మరియు విశ్వవిద్యాలయల నుంచి విద్యార్థులు తమ ఆలోచనలను ఈ పోటికి ఆన్ లైన్ ద్వారా పంపడం జరిగిందని, వాటిలో 25 ఆలోచనలను ప్యానెల్ సభ్యులు రెండో రౌండ్కు అర్హత సాధించినట్లు ప్రకటించారని, తర్వాత దశలో విద్యార్థులు చేసిన ప్రదర్శనలను విశ్లేశించి ఫైనల్ రౌండ్ కు 12 టీమ్స్ ను ఎంపిక చేయగ, ఐసిఫ్ ఎఐ, జైపూర్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యక్ష ప్రదర్శనలో తమ కళాశాల విద్యార్థులు బకర్ అలీ మునీబ్ మరియు పి.హనుమయ్య లతో కూడిన టీం మూడవ బహుమతి గెలుచుకున్నారని తెలిపారు.కళాశాలలో విద్యార్థులుకు వినూత్న ఆలోచనలను వ్యాపార స్థాపన నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇన్నోవేషన్ సెల్ స్థాపించడం జరిగిందని ప్రత్యేక ఆధ్యాపకుల పర్యవేక్షణలో ప్రతి రోజు విద్యార్థులకు కొంత సమయాన్ని కేటాయించామని, మొదటి సంవత్సరం నుంచే కోడింగ్ మరియు ఆప్టిట్యూడ్ పై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తునట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాఃఎ జి.ధాత్రి తెలిపారు. తమ విద్యార్థులు సాదించిన విజయం కేవలం తమ కళాశాల కే కాకుండా ఖమ్మం జిల్లా మరియు తెలంగాణా రాష్ట్రానికే కీర్తి తెచ్చినట్లు వారు తెలిపారు.ఈ పోటీ దేశంలోని అగ్రశ్రేణి బిజినెస్ మేనేజ్మెంట్, టెక్నాలజీ మరియు అకౌంటింగ్ విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా, వారి వ్యాపార మరియు వ్యాపార స్థాపన నైపుణ్యాలను ప్రదర్శిం చేందుకు గొప్ప అవకాశాన్ని అందిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాఃఎ జి. రాజ్ కుమార్ తెలిపారు. కొత్తగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార మోడళ్ల పరంగా ఈ నైపుణ్యాలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటాయి. ఈ పోటీ ద్వారా భారతదేశ ప్రముఖ వ్యాపార నాయకులకు విద్యార్థులతో కలసి పనిచేసే అవకాశంతో పాటు శక్తివంతమైన నెట్వర్క్ ను అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని, పరిశ్రమ నిపుణులు మరియు వివిధ రంగాల వ్యాపార గురువులతో మమేకమయ్యే అవకాశాన్ని కల్పించాలని ఉద్దేశించారు .ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్ గుం డాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాస రావు, డాక్టర్ ఏ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ రవీంద్ర బాబు, డాక్టర్ ఎన్.శ్రీనివాస రావు, ఇన్నోవేషన్ సెల్ బాధ్యులు డాక్టర్ కే.స్ఫూర్తి, అశ్విని పాల్గొన్నారు.






# ఘనంగా ముగిసిన రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మహాశివరాత్రి పండగ సందర్భంగా మండల పరిధిలోని బనిగండ్లపాడు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో రెండు రాష్ట్రాల స్థాయి అనగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో కబడ్డీ పోటీలు శుక్రవారం ఘనంగా ముగి సాయి. ఈ పోటీలో ప్రథమ బహుమతి 25,000 వేల రూపాయలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయ వాడ సాయి సెంటర్ జట్టు, ద్వితీయ బహుమతి 20,000 వేల రూపా యలను తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా అకాడమీ జట్టు, తృతీయ బహుమతి 15,000 వేల రూపాయలను బనిగండ్లపాడు గ్రామానికి చెందిన పెద్దమళ్ళ వెంకటేశ్వర్లు మెమోరియల్ జట్టు, చతుర్ధ బహుమతి 12,000 వేల రూపాయలను వై.కే.రెడ్డి రాజుల దేవరపాడు జటు ట్టు,పంచమ బహుమతి 8,000 వేల రూపాయలను బనిగండ్లపాడు జీవీకే ఈవెంట్స్ జట్టు, షష్టిమ బహుమతి బనిగండ్లపాడు గణేష్ మార్కెట్ జట్టు గెలుపొందాయి. మండల స్థాయి ట్రాక్టర్ రివర్స్ పోటీలో ప్రథమ బహుమతి 5,000 రూపాయలను యరమల భాస్కర్ రెడ్డి యూత్ సఖిని వీడు, ద్వితీయ బహుమతి 3,000 వేల రూపాయలను యరమల భాస్కర్ రెడ్డి యూత్ సఖినవీడు, తృతీయ బహుమతి2,000 వేల రూపాయలను తక్కెలపాడు గ్రామానికి చెందిన మనోహర్ రెడ్డి గెలుపొందారు. మహిళలకు మండల స్థాయిలో వాటర్ గ్లాస్ బాలన్స్ పోటీలు నిర్వహించగా ప్రథమ బహుమతి ని సంయుక్తంగా నాలుగు వేల రూపా యలను పి.భవ్య,బి దివ్య గెలుపొందగా తృతీయ బహుమతిని 1,000 రూపాయలను నిచ్చెల గెలుపొందింది ఈ బహుమతు లను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,శివాలయం ఫౌండర్ ఐలూరి అంకిరెడ్డి విజయలక్ష్మి, దాతలు కేపీఆర్ హెూమ్స్ అధినేత యరమల పూర్ణచంద్రారెడ్డి, ఐఓసీ పెట్రోల్ బంక్ డీలర్ గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, వైరా ఎక్స్ వైస్ ఎంపీపీ అల్లిక కాటంరాజు, పి శ్రీనివాసరావు, బనిగండ్లపాడు గ్రంధాలయం కమిటీ చైర్మన్ యరమల నరసింహారెడ్డి, కోనా. సాయి కార్తీక్,శివాలయం కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, పెద్దమళ్ళ మోహన్ రావు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం శివాలయం నిర్మించి 25 వసంతాల రజితోత్సవం సందర్భంగా ఆలయ ఫౌండర్ అంకిరెడ్డి విజయలక్ష్మిని ఆలయంలో అదనపు గది నిర్మించిన దాత కర్నాటి వెంకట రావమ్మ ను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అనుమోలు వెంకట కృష్ణారావు, యన్నం సత్యనారాయణ రెడ్డి, బొగ్గుల వీరారెడ్డి, ఆలయ అర్చకులు కాశవఝల. నరసింహ మూర్తి,షేక్ ఇస్మాయిల్,ఎదురు కృష్ణారెడ్డి, బొగ్గుల రామచంద్రారెడ్డి, బాణాల శ్రీనివాసరావు, లక్ష్మణ్, దాసరి మోక్షం, పెద్దమళ్ళ.రాంబాబు, శీలం శ్రీనివాస్ రెడ్డి, శీలం ఉమామహేశ్వరి, ఉప్పెల్లి జాను, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, తాళ్లూరి నాగరాజు, శీలం నాగభూషణ్ రెడ్డి, బాలు,ఎస్







కే జాన్ బాషా, రాజీవ్ గాంధీ, పీఈటీలు గూడూరు సత్యనారాయణ రెడ్డి, తల్లపరెడ్డి గోపిరెడ్డి, ప్రవీణ్, గోపయ్య, గోపి నాయక్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 58 వ డివిజన్ రమణగుట్టలో ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఖమ్మం నగరం లోని 58 వ డివిజన్ రమణగుట్ట లోమాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మృత వీరుల ఫోటోలకు పూల మాల చల్లి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.ఎస్.పి. మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులుతూ రుగంటి అంజయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ,మార్చి 1వ తేదీన ఎస్సీ వర్గీకరణ పోరులో వీరమరణం పొందిన మాదిగ మృతవీరులను స్మరిస్తూ, వారి ఆశయ సాధనే,వారి పోరాట పటిమ వల్లనే మాదిగ జాతి భావితరాలకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సాధించి పెట్టిన ఎస్సీ వర్గీకరణ నేడు చట్టం అయ్యే తరుణంలో శాస్త్రీయంగా, హేతుబద్ధంగా 58 కులాలకు న్యాయం జరగాలని, కోరుకుంటున్నట్లు తెలిపారు. మాదిగలకు 11 శాతం వాటా రావాలని తక్షణమే లోపాలను సవరించాలని పద్మశ్రీ మందకృష్ణ మాది లోతైన అధ్యయనం ద్వారా ప్రభుత్వానికి, కమిషన్ కు సబ్ కమిటీ చైర్మన్ కు విజ్ఞాపన పత్రాల ద్వారా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ తరుణంలో యావత్ మాదిగ జాతి అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రుగంటి ఎం.ఎస్.పి ఖమ్మం సిటీ అధ్యక్షులు తూరుగంటి రాము మాదిగ,ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి 58 వ డివిజన్ నాయకులు చాగంటి నరసింహారావు, చిప్పలపల్లి వీరస్వామి,తగరం వినోద్, తగరం భిక్షం, కత్తుల శ్రీను, నగరం రాజు, సూర్యం, చంటి, గంటా భీమయ్య, గోపి రమేష్, పాపారావు, జైపాల్, చెరుకుపల్లి సంజీవరావు, జక్కుల నాగేశ్వరరావు, తంగిరాల సీతమ్మ, తూ రుగంటి బొందమ్మ, గాజుల బిక్షం, రాయబారపు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పోలంపల్లిలో వాలీబాల్ పోటీలు ప్రారంభం

**-ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లా స్థాయిలో పోటీలు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మార్చి 1)ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల స్థాయి వాల్ బాల్ పోటీలు శనివారం కారేపల్లి మండలం పోలం పల్లిలో ప్రారంభించారు. పోలంపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను కోయదొరలు జబ్బ కృష్ణ, ఈసం సీతారాములు ప్రారంభించారు. పోటీలు ఉత్సహ భరితంగా ప్రారంభమైనాయి. ఈసందర్బంగా పెద్దలు మాట్లాడుతూ యువకులు స్నేహ భావంతో మెలుగుతూ తోటి వారికి సాయం అందించాలన్నారు. యువకులు గ్రామంలో సమాజ సేవకు ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు కల్తీ పఅథ్వీరాజ్, జబ్బ శివరాం, మంజు, మూతి కోటేశ్వరరావు, అలెం వెంకటేశ్వర్లు, భద్రమ్మ, సీత, వెంకటలక్ష్మి, కల్తి సతీష్, వాసం కిషోర్, ఈసం వేణు, హెచ్ఎం సుందరయ్య, పీడీ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన వారి దశదిన కర్మ కార్యక్రమాలకు , భౌతిక కాయానికి నివాళులర్పించిన

**– డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ సక్కుబాయి భర్త టాకిర్యా మరణించడంతో వారి భౌతికకాయాన్ని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సందర్శించడం జరిగింది. టాకిర్య మరణం గ్రామ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు. ఏన్కూరు మండలం జన్నారం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు గుత్త వెంకటేశ్వరరావు తండ్రిగారైన గుత్తా అనంతరామయ్య గారి మరియు కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన కొనకంచి శంకర్ మాతృమూర్తి కొనకంచి కనకమ్మ గారి దశదిన కర్మ కార్యక్రమాల్లో పాల్గొని వారి చిత్రపటాలకు పూలవ ాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, గుత్తా వెంకటేశ్వరరావు, కొనకంచి శంకర్, శ్రావణ్, రామచంద్రు, భానోత్ నరసింహా నాయక్ మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, బండి లక్ష్మీనర్సు బండి ఉపేందర్, మొగిలి శ్రీను ముత్తే బోయిన రామ్మూర్తి తాటిపల్లి నరసింహారావు, నల్లమోతు లక్ష్మయ్య తుమ్మలపల్లి ప్రభాకర్, అజ్మీర రాందాస్ అజ్మీర అర్జున్, వడియాల కృష్ణారెడ్డి కొర్ర రాములు భూక్య సీతారాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ నగర్ నుండి చెరువుకొమ్ము తండా, వేపకుంట్ల వరకు బిటి డబుల్ రోడ్డు నిర్మాణంకు మంత్రి తుమ్మల కు వినతి పత్రం......

**-అందజేస్తున్న భానోత్ జంపన్న బండి నాగేశ్వరావు, అరవికట్ల సుధీర్.**

**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**

మార్చి 1 ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం చెరువుకొమ్ము తండా, వేపకుంట్ల గ్రామాలకు వైయస్సార్ నగర్ నుండి బీటీ డబుల్ రోడ్డు వెడల్పు చేయుట గురించి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు గ్రామ కాంగ్రెస్ నాయకులు జంపన్న మంత్రికి వినత పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలలో భాగంగా రాష్ట్ర మంతట బీటీ రోడ్లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టింది ఈ భాగంగా ఖమ్మం పట్టణనానికి అన్ని గ్రామాల నుండి ఖమ్మం పట్టణానికి రోడ్లు వెడల్పు చేసి అభివృద్ధి చేయుటకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల అన్నారు. ఈ కార్యక్రమంలో చెరువుకొమ్ము తండా బీటీ డబుల్ రోడ్డు వెడల్పు మరియు వేపకుంట్ల నుండి వి వెంకటరాయపాలెం వరకు రోడ్డు వెడల్పు చేయడానికి వేపకుంట నుండి వైయస్సార్ నగర్ వరకు, వేపకుంట్ల నుండి వి. వెంకటాయపాలెం వరకు రోడ్డు వెడల్పు చేస్తే ఈ ప్రాంతంలో నివసిస్తున్న అన్ని గ్రామాలు ఖమ్మం పట్టణానికి అతి తక్కువ సమయంలో ఖమ్మం నకు చేరుకోవచ్చని మంత్రి తుమ్మల కు వివరించారు వెంటనే



మంత్రి స్పందించి హామీ ఇచ్చినందుకు బానోతు జంపన్న కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేపకుంట్ల మాజీ సర్పంచి బండి నాగేశ్వరరావు, చల్లగుండ్ల శ్రీనివాసరావు, అరవికట్ల సుధీర్, అరవికట్ల ప్రేమ్ కుమార్, నాగేంద్ర, రామారావు, మండల నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, దేవ్ సింగ్ నాయక్, రాము నాయక్, కోటేష్ నాయక్, మంద బుచ్చిబాబు, బండి వెంకన్న తదితరులు పాల్గొని మంత్రి తుమ్మలకు వినిత పత్రం అందజేశారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలం పాత కారాయి గూడెం గ్రామానికి చెందిన తడిక మళ్ళ వందనం అమ్మ తడికమళ్ళ సావిత్రమ్మ, కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన ఆవిటి మారేశ్వరావు ఇటీవల కాలంలో మృతి చెందారు. సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కనగాల వెంకట్రావు, పసుమర్తి వెంకటేశ్వరావు, కోమటి ప్రసాద్, శ్రీను, టీవీ రామారావు, ఆళ్ల అప్పారావు, కోట ప్రభాకర్, తడికమళ్ళ శేఖర్, నరకొళ్ళ సత్యనారాయణ, తేలూరి భారతమ్మ,మరకాల వెంకీ, పగిడిపల్లి శివ, రవి, టిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులకు శిక్షించాలి-ఎల్‌హెచ్‌పీఎస్




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి మార్చి 1) ఇబ్రహింపట్నం లోయపల్లిలో బంజరా ఆరాధ్యదేవతల్కైన సేవాలాల్ మహారాజ్, మేరమా యాడి విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులకు వెంటనే గుర్తించి శిక్షించాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుఅజ్మీర సుశీల బాయి డిమాండ్ చేశారు. శనివారం కారేపల్లిలో జరిగిన ఎల్‌హెచ్‌పీఎస్ సమావేశంలో సుశీలబాయి మాట్లాడుతూ సమాజంలో విద్వేషాలు నింపటానికి, అలజడి సృష్టించటానికి దుండగులు కుట్రలు పన్నుతున్నారన్నారని విమర్శించారు. విగ్రహాలు ధ్వంసం చేసిన వ్యక్తులకు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులు పెట్టాలని, విగ్రాహాలను అదే ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. ఈసంఘటనపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బంజారాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ కారేపల్లి మండల అధ్యక్షుడు అంగోత్ రవి నాయక్ ( ఠాగూర్ నాయక్),నాయకులు బానోత్ శంకర్ నాయక్,బానోత్ దేవ్‌సింగ్ నాయక్, భూక్యా రంజిత్ నాయక్, హట్కర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు,

## నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో ఘనంగా అకడమిక్ ఫెయిర్ నిర్వహణ




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
కవిరాజు నగర్ వీధి 13 లో గల నారాయణ ఒలింపియాడ్ పాఠశాలలో శనివారం నాడు అకడమిక్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యంఈఓ కె.వి. శైలజ లక్ష్మి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టి. జీవన్ కుమార్ (ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్), జగదీష్, వెంకటేశ్వరరావు (డి.యస్.ఓ), ఖమ్మం నారాయణ విద్యా సంస్థల ఏ.జి.యం. యస్. రాంకీ , ఆర్.ఐ. క్రాంతి కుమార్, కోఆర్డినేటర్స్ వినోద లక్ష్మి, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ సబ్జెక్టులు వారీగా వారి నమూనాలను అద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను విచ్చేసిన ముఖ్య అతిథులు తలిదండ్రులు వీక్షించి, విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ అమలోద్భవి మాట్లాడుతూ, విద్యార్థులలో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకే నారాయణ విద్యా సంస్థలు కృషి చేస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ మాధవరావు, వైస్ ప్రిన్సిపల్ రోహిత్, ఏ.ఓ కిషోర్, పాఠశాల సిబ్బంది విద్యార్థుల తలిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాదిగ అమరవీరుల ఆశయ సాధనే మా లక్ష్యం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గోవింద సురేష్, ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధికార ప్రతినిధి చింతిరాల నాగభూషణం మాదిగ, మరియు తిరుమలాయపాలెం ఎమ్ ఎస్ పి మండల అధ్యక్షులు పగిడిపల్లి బాబు మాదిగ పాల్గొని మాట్లాడుతూ. ఈ దేశంలో అనేక సామాజిక కులవర్గ పోరాటాలకు దండోరా ఉద్యమమే స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు, మాదిగ జాతి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి ప్రాణాలు అర్పించి అమర వీరులైన తెల్ల బండ రవి మాదిగ, పొన్నాల సురేంద్ర మాదిగ, దామోదర్ మాదిగ , మహేష్ మాదిగ, ప్రభాకర్ మాదిగ భారతి మాదిగ ఇంకా అనేకమంది తాము నమ్మిన సిద్ధాంతం కోసం అమరు లైనరు విరి పోరాటం వల్ల 2000 సంవత్సరంలో వర్గీకరణ సాధించి దాదాపు నాలుగు సంవత్సరాలు మాదిగ బిడ్డలు ఉన్నత ఉద్యోగాలు సాధించారు ఇది చూసి ఓర్వలేని కొందరు సుప్రీంకోర్టులో సవాల్ చేసి దాని ఆపడం జరిగింది. తమ స్వార్థపూరిత రాజకీయాల వల్ల మాదిగలను ఓటు బ్యాంక్ గ చుసినయి తప్ప మా చిరకాల కోరికైన ఎస్సీ వర్గీకరణ కోసం ఏనాడు పట్టించుకున్న దాఖలాలు లేవు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధ సాధనకై ప్రజాస్వామ్య



యుతంగా గత 30 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం చేస్తూ ఇప్పటవరకు 18 మంది అమరవీరులు తమ నిండు ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధిస్తేనే అమరుల ఆశయం నెరవేరుతుందని అప్పుడే వారికి నిజమైన నివాళులర్పించినట్లు అని దానికోసం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలతో నిరంతరం పోరాటం చేసైనా వర్గీకరణ సాధిస్తామని సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గోవింద సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా మాజీ అధికార ప్రతినిధి చింతిరాల నాగభూషణం మాదిగ,తిరుమలాయపాలెం ఎమ్ ఎస్ పి మండల అధ్యక్షులు పగిడిపల్లి బాబుమాదిగ, తిరుమలయపాలెం ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు పోలే పొంగు రామ్ గోపాల్ మాదిగ, సీనియర్ నాయకులు గొర్రెపాటి దర్గయ్య మాదిగ, ఆరెంపుల లెనిన్ సీనియర్ నాయకులు చీమ లక్ష్మయ్య గుగ్గిళ్ళ అశోక్ , ఐలపొంగు వెంకన్న ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన అమరవీరులను మర్చిపోలేం

### -మరణించిన వారి త్యాగాలు జాతి ఎన్నడు మరువదు

### -ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా,రాష్ట్ర నాయకులు పగిడికత్తుల,వడ్లమూడి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మహా జననేత మందకృష్ణ మాదిగ తలపెట్టిన ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాలని ఎన్నడూ మరవమని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా నాయకుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.నేలకొండపల్లి మండల పరిధిలోని అనంతనగర్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మండల నాయకుడు చెరుకుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత న ఏర్పాటు చేసిన మాదిగ అమరవీరుల స్మారక సభ కార్యక్రమానికి హాజరైన ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా నాయకుడు వడ ముడి మాట్లాడుతూ... మాదిగ జాతి హక్కుల కోసం ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన మాదిగ జాతి ముద్దుబిడ్డలను ఎన్నడు మరువమని చెప్పారు. మహా జననేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరగబోయే ఏ పోరులోనైనా నిలబడి నడిచేందుకు మేము సిద్ధమని వెల్లడించారు. నేలకొండపల్లి మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాల్లో మాదిగ అమరవీరుల త్రిపటాలు ఏర్పాటు చేసి పూలు చల్లి నివాళులర్పించిన నాయకులు.నేలకొండపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు మాదాసి వెంకన్న ఏర్పాటు చేసిన మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించిన ఎంఆర్పిఎస్ నాయకులు. నివాళు



లర్పించిన అనంతరం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకుడు పగిడికత్తుల ఈదయ్య మాదిగ మాట్లాడుతూ...జాతి హక్కుల సాధనలో ప్రాణాలర్పించిన మాదిగ ముద్దుబిడ్డల త్యాగాలు మరవలేమని అన్నారు. రాబోయే కాలంలో మహా జననేత మందకృష్ణ మాదిగ ఏ పిలుపు ఇచ్చిన ఆ పిలుపులో పాల్గొనేందుకు మేమందరం సిద్దమని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొట్ట పెంజర బాలస్వామి,తోళ్ళ సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా యువజన నాయకుడు పగిడికత్తుల వినయ్ కుమార్, మండల నాయకులు వడ్లమూడి ప్రసాద్ రావు,కోలికపొంగు శ్రీనివాసరావు,చెరుకుపల్లి రాజేష్,వివిధ గ్రామాల కమిటీ సభ్యులు, మండల,గ్రామ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు గోడు పట్టించుకోని ప్రభుత్వాలు... భాగం



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
కాయ కష్టం చేసి పండించి పంటలకు గిట్టుబాటు ధర కల్పించుటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, పంటలకు వైరస్ సోకి పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు ఆరోపించారు.మండల కేంద్రంలో గల శ్రీ రామ కళ్యాణ మండపంలో తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు,దడి పిన్ని వెంకటేశ్వర్ల అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర సంఘం మండలం మూడో మహా సభను శనివారం నిర్వహించారు.ముఖ్యాతిదులుగా హాజరైన బాగం.హేమంతురావు ప్రసంగించారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారములోకి వచ్చాక రైతుల ప్రయోజనాలు దెబ్బతీసేందుకు వ్యవసాయం మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పరిపాలన అందిస్తున్నాడని విమర్శించారు.రాష్ట్రంలో పంటలు బీమా పథకం లేక రైతులు నష్టం జరిగి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు అనే హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు విస్మరించారని,పంట రుణమాఫీ రైతు రైతు భరోసా సంపూర్ణంగా అమలు చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.రైతులకు మేలు జరగాలనీ ప్రభుత్వాలకు శింత సుద్ది ఉంటే పంటల మద్దతు ధర గ్యారెంటీ చట్టాలు చేసి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ వ్యవసాయం రైతులను చిన్న సూపు చూడటం వల్లే పల్లె రైతాంగం కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్ద దింపిన సంగతి కాంగ్రెస్ ప్రభుత్వాలు గుర్తుంచుకోవాలని వారు సూచించారు.ఈనెల 20వ తారీకున వైరా లో జరిగే ఖమ్మం జిల్లా రైతు సంఘం మహాసభ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ కొండపర్తి గోవిందరావు రాష్ట్ర రైతు సంఘం సీనియర్ నాయకులు అడప రామకోటయ్య జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు తాటి వెంకటేశ్వరరావు రైతు సంఘం మండల కార్యదర్శి తండు సోమయ్య పెద్దమల రత్తయ్య స్వర్ణ రమేష్ తోటపల్లి సీతారాములు తదితరులు పాల్గొన్నారు. మహాసభకు ముందుగా రైతు సంఘం జెండాను తాత బాబు పెద్దమల్ల రత్తాలు పతాకాన్ని ఆస్కరించారు.రైతు సంఘం మండల అధ్యక్షుడిగా దేరంగుల లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శిగా త%శీ%డు సోమయ్య తోపాటు 15 మంది కార్యవర్గ సభ్యులు 45 మంది కౌన్సిల్ సభ్యులను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# దేశ భవిష్యత్ మీ చేతుల్లోనే....

## -భావి భారత పౌరులు మీరే....

## -వార్షికోత్సవ వేడుకల్లో ఏఎంసీ చైర్మన్ భాగం

## -చైర్మన్ దంపతులను సన్మానించిన యాజమాన్యం








**కల్లూరు మార్చి01( సూర్య న్యూస్)**

భావి భారత పౌరులు మీరే, దేశానికి సంపద మీరే అని పట్టుదల ,క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలని, దేశ భవిష్యత్తు మీ చేతు ల్లోనే ఉందని పట్టణంలో విజ్ఞాన్ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో జరి గిన 31 వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. విజ్ఞాన్ విద్యానికేతన్ యాజ మాన్యం ఆధ్వర్యంలో 31వ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలంటే విద్య ఒక్కటే ప్రధానమని ,ప్రతి ఒక్కరూ విద్యలో రాణించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, చదివిన పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, చెడు అలవాట్లకు బానిస కాకుండా విద్యలో రాణించాలని ముఖ్యంగా సెల్ ఫోన్ మోజులో పడి చదువును నిర్లక్ష్యం చేయొద్దని, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల అలవాట్లు గుర్తించి చదువు పై మొక్కువ పెరిగేలా చూడాలని ఈ సందర్భంగా అన్నారు .వార్షికోత్స వేడుకలకు ముఖ్య అతిధిగా వచ్చిన ఏం సి చైర్మన్ భాగం నీరజ దేవి ప్రభాకర్ చౌదరి దంపతులను పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్, ఉపాధ్యాయులు సన్మానించారు.

అనంతరం పాఠశాల విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆటపాటలతో విద్యార్థులు అలరించారు. శుక్రవారం జరిగిన సైన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, మాజీ హెచ్ఎం కావేటి కృష్ణయ్య,వేల్పుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు పుల్లారావు, నాజీ,శివకృష్ణ, చిన్న పుల్లారావు,అనిత, నాగమణి, ఆజాద్,జ్యోతి ,నాగపద్మ, విజయరాణి,భానుప్రియ, విజయలక్ష్మి,ఉమా స్వాతి,సుజాత విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయం వార్షికోత్సవం

## -పలువురు భక్తులు జలబిందెల ప్రదర్శన



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని శ్రీకంఠమహేశ్వర స్వామి దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా భక్తులు గ్రామంలో జలబిందెల ప్రదర్శన నిర్వహించారు. దేవాలయం లో సురమాంబ దేవి,ఎల్లమ్మ తల్లి,మైసమ్మ తల్లి దేవాలయాల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా గౌడ సంఘం పెద్దలు, మహిళలు జలబిందెల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు బోనాలు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కంఠమహేశ్వరస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యను బలోపేతం చేస్తున్న ప్రభుత్వం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

విద్యను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కాంగ్రెస్ జిల్లా నాయకులు బోయిన వేణు పేర్కొన్నారు. మండలం లోని రాయగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శనివారం వీడ్కోలు సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రవేట్ కు దీటుగా ఫలితాలు సాధించేలా ప్రభుత్వ పాఠశాలలు విదార్థులు శ్రమించాలని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహాలతో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ప్రభుత్వం విద్య కు పెద్దపీట వేస్తుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారుపల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు నాగార్జున్,పురుషోత్తమ్, సత్యనారాయణ,మాజీ వైస్ ఎంపీపీ హతనపు నాగయ్య,గ్రామ పెద్దలు నంబూరి నరేష్,గాలం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్ల నిర్మాణాలు వెంటనే చేపట్టండి

## -గృహ నిర్మాణ శాఖ పీడీ. శ్రీనివాస్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో గృహ నిర్మాణాలను వెంటనే చేపట్టాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీ.శ్రీనివాస్ సూచించారు. మండలం లోని కొంగర గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన లబ్ధిదారులతో శనివారం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. పథకంలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు.ప్రభుత్వం రూపొందించిన నమూనా ప్రకారమే ఇంటి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. తొలి విడతలో పూర్తిగా ఇళ్లు లేని వారికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇవ్వనున్న రూ. 5 లక్షలను దశల వారీగా లబ్ధిదారులకు చెల్లిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య,పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, మార్కెట్ కమిటి డైరెక్టర్ అచ్చయ్య తదితరులు పాలోన్నారు.

# ఆస్తిపన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి కమిషనర్





**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుతున్నందున ఇంటి పన్ను నీటి పన్ను వసూళ్ళు 100% పూర్తి చేయాలని బిల్ కలెక్టర్ ఆర్ ఐలను ఖమ్మం నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. ఇంకా కేవలం 30 రోజులే గడువు ఉండటం వల్ల బిల్ కలెక్టర్లు ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని మార్చి 31వ తేదీ నాటికి లక్ష్యాన్ని సాధించాలని ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు క్షేత్రస్థాయిలో ఉండాలని బిల్ కలెక్టర్లను ఆదేశించారు.పెద్ద బకాయి దారుల వద్దకు స్వయంగా వెళ్లి రెడ్ నోటీస్ ఇవ్వటమే కాకుండా అవసరమైతే సీజ్ చేయవలసిందిగా ఆదేశించారు 36 కోట్లు గాను ఇప్పటివరకు 22 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు,బిల్ కలెక్టర్ వార్డు పరిధిలో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయడమే కాకుండా ఆటో కి మైకు ఏర్పాటు చేసి పన్ను చెల్లించాలంటూ ప్రచారం చేస్తున్నాం. పన్ను చెల్లించే వారి కోసం నేడు ఆదివారం కూడా మున్సిపల్ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయనైనది కావున పట్టణ ప్రజలందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని తమ యొక్క ఇంటి మరియు పంపు పన్ను చెల్లించవలసిందిగా కోరనైనది.సమస్యల పరిష్కారం కొరకు రెవెన్యూ మేళా నిర్వహించి అందులో వచ్చిన సమస్యలని పరిష్కరించడం జరుగుతుంది ఏమైనా సమస్యలు ఉంటే రెవెన్యూ మేళాలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# చెడు వ్యసనాలకు విద్యార్థులు బలి కావద్దు!

## – కారేపల్లి రూరల్ సిఐ తిరుపతిరెడ్డి



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకుని విద్యా రంగంలో రాణించి ముందుకు సాగాలని సింగరేణి రూరల్ సీఐ బి. తిరుపతి రెడ్డి, స్థానిక ఎస్ఐ బి. సాయికుమార్ సూచిం చారు. కామేపల్లి మండలం కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం మంచి అలవాట్లు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించి చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పడిగ జ్యోతి, ఉపాధ్యా యుడు నరసింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచుకొండ లిఫ్ట్ పనులను పరిశీలించిన తుమ్మల





**సూర్య ప్రతినిధి ఖమ్మం.**

రఘునాధపాలెం మండలంలోని చెఋవులో పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించుటకు మంత్రి తు మ్మల నాగేశ్వరరావు మంజూరు చేసి న మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ యొక్క పైపులైను పనులను శనివారం ఆయన పరిశీలించారు.

# మార్చి 3న సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా

## -డివిజన్ కమిటీ సభ్యులందరూ హాజరు కావాలి.

## -వై. విక్రమ్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

మార్చి 1 రఘునాధపాలెం మండలం శివాయిగూడెం (ప్రస్తుత పువ్వాడ ఉదయ్ కుమార్ నగర్) గ్రామపంచాయతీ పరిధిలో గతంలో ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. అలాగే ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తర్వాత టిఆర్ఎస్ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తామంటూ కాలయాపన చేశారు. ప్రస్తుతం పేదలను ప్లాట్లు రద్దు చేసినట్టుగా ఎమ్మార్వో నోటిస్ ఇచ్చారు. లబ్ధిదారులను ఇండ్లు కట్టుకొనివ్వడం లేదు.

# ‘పాలేరు’కు మహర్దశ

- రూ.45.50కోట్ల వ్యయంతో 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు
- మంత్రి పొంగులేటి చొరవతో జీవో ఆర్ టీ నెం. 68 విడుదల చేసిన ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న పాలేరు నియోజకవర్గ ప్రజలు



పాలేరు సూర్య (మేజర్ న్యూస్ ) : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుంది. ఇప్పటికే ఇంజనీరింగ్ కళాశాలకు నూతన భవనం.. కూసుమంచిలో కొత్త జూనియర్ కళాశాల.... ఖమ్మం రూరల్ మండలం పెద్దతండాలో నర్సింగ్ కళాశాల... పొన్నెకల్ లో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల... నియోజకవర్గంలోని ఆయా ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు.... ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటు... ఇలా చెప్పుకుంటూ పోతే గడిచిన 15 నెలల కాలంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుంది. పాలేరు నియోజకవర్గ అభివృద్దే ఏకైక లక్ష్యంగా అడుగులు వేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తాజాగా కూసుమంచి కేంద్రంగా 100పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేయించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు 100పడకల ఆసుపత్రి మంజూరు చేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు మంత్రి పొంగులేటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల కాలంలోనే హామీని నెరవేర్చారు. అందులో భాగంగానే ఫిబ్రవరి 24వ తేదీన రూ.45.50కోట్ల వ్యయంతో 100పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తూ జీవో ఆర్ టి నెం.68 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో పాలేరు నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. ఆసుపత్రిని మంజూరు చేయించిన మంత్రి పొంగులేటికి పాలేరు నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# సదరం కార్డు కొరకు యుడిఐడి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

:21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి కి అర్హులు
:మార్చ్ నుండి అమలుకు సన్నాహాలు
:వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన సేర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– ప్రత్యేక వైకల్య గుర్తింపు (సదరం)కార్డు కొరకు యుడిఐడి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సేర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. శనివారం సదరం క్యాంపులు, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు,సోలార్ ప్లాంట్ల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లు, డిఆర్డిఓ, డిడబ్ల్యుఓ, డిసిహెచ్ఎస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ లతో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ... సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ, ఐఎల్ఇ కేంద్రాలను ఆశ్రయించేవారని, ఇప్పుడు వీటితోపాటు యుడిఐడి పోర్టల్ , స్వంత మొబైల్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ స్లాట్లు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా సందేశం (మెసేజ్) ద్వారా తెలియజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియను మార్చి, 2025 నుండి అమల్లోకి తీసుకురావడం జరిగిందని, 21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి ( యూనిక్ డిజాబ్లిటీ ఐడి ) కార్డును పొందవచ్చని ఆమె తెలిపారు. సదరం కార్డును కూడా పోస్టల్ ద్వారా అభ్యర్థులకు చేరవేయడం జరుగుతుందని ఆమె అన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, వారికి ప్రస్తుతం ప్రభుత్వపరంగా అందుతున్న పథకాలు వర్తిస్తాయని ఆమె పేర్కొన్నారు. దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో సదరం క్యాంపులను నిర్వహించేందుకు 38 మెడికల్ బోర్డులను గుర్తించడం జరిగిందని ఆమె తెలిపారు. సదరం క్యాంప్ నిర్వహించే సందర్భాల్లో దివ్యాంగులకు అసౌకర్యం కలుగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు నిమిత్తం రిజిస్ట్రేషన్ చేసుకునే విధానంపై మీసేవ నిర్వాహకులకు శిక్షణను ఇవ్వాలని సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అధికారులకు సూచించారు. పీఎం కుసుం ప్రాజెక్ట్ కింద గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకునేందుకు గ్రామీణ మహిళా సంఘాలను ప్రోత్సహించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారి నుండి దరఖాస్తు స్వీకరించి స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్ ఎం ఓ రమేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ప్రదర్శన



లక్ష్మీదేవి పల్లి సూర్య (మేజర్ న్యూస్)–విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ప్రదర్శన లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ పీ కృష్ణయ్య , మైలారం కాంప్లెక్స్ హెచ్ఎం రాజమొగిలి తెలిపారు. ఈ బాల మేళ కార్యక్రమం కాంప్లెక్స్ పరిధిలో ఉన్న 13 ప్రాథమిక పాఠశాలల,2 ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తయారుచేసిన టిఎల్ఎం, బోధన ఉపకరణాలను తయారు చేయించి బాలమేళ కార్యక్రమంలో నిర్వహించినట్లు తెలిపారు. కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాల లోని విద్యార్థులు ఉత్సాహంగా తరగతులు వారిగా తెలుగు ఇంగ్లీష్ గణితం టిఎల్ఎం ను స్వయంగా తయారుచేసి ఉపాధ్యాయుల ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పి కృష్ణయ్య మాట్లాడారు. విద్యార్థుల సామర్థ్యాలను వెలికి తీసి మండల స్థాయికి అదే విధంగా జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి పంపి ప్రశంస పత్రాలను పిల్లలకు అందజేస్తారన్నారు. బెస్ట్ స్కూల్ అవార్డును ఎంపీపీ ఎస్ గట్టుమల్ల పాఠశాలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం 2008 డీఎస్సీ లో ఎస్జిటిగా నియామకమైన డి సంపత్ గతంలో జడ్పీహెచ్ఎస్ మైలారం కాంప్లెక్స్ యందు సి ఆర్ పి గా పనిచేసి 13 సంవత్సరాలు సేవలందించినందుకు కాంప్లెక్స్ పరిధిలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సెక్రటరీ జి మోహన్ లాల్, కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు బి రమేష్, హెచ్ కృష్ణ, బి మోహన్, బి మంగిలాల్, ఎం వెంకటేశ్వర్లు, ఎం ఎంవెంకటనారాయణ, విసరియా, ఈర్న, జి నాగేశ్వరరావు, బి భీఖ్య, జి శ్రీనివాస్, జే బాలు, బి ,కవీర్, బి అశోక్ కుమార్, ఏ శ్రీనివాసరావు, టి వంశీ కుమార్, ఏ మోహన్, జీవన్ కుమార్, ప్రసన్న, ప్రసన్న రాణి, గీత, శారద, సుజాత, యశోదా దేవి, నాగమణి , మల్సూర్, నరసింహారావు, వేణుగోపాల్ రెడ్డి, నెహ్రూ, సీఆర్పీలు, ఎం ఐ ఎస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్ పిపి కొప్పుల వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించిన ఏఐటీయుసి ప్రతినిధి బృందం.



ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– ఇల్లందుకు వచ్చిన సింగరేణి డైరెక్టర్ పిపి కొప్పుల వేంకటేశ్వర్లును ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకులు శనివారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతొ ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం యునీయన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి. నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ ప్రస్తుతం ఇల్లందు ఏరియాలొ నడుస్తున్న జెకెఓసి ని నడిపించాలని,నూతన ఓసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయనకు విన్నవించారు. అందుకు సానుకూలంగా ఆయన స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాద్యక్షులు దాసరి రాజారాం,పి యుగేందర్, షెక్ ముస్తఫా, దాట్ల వేంకటేశ్వర్లు, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, బట్టు రవి, ఐలయ్య, రావూజి, సురేష్ బాబు, మసూద్ అలీ, వెంగళ రవి, ప్రసాద్ రెడ్డి, రాకేష్, సామ్యూల్, చిక్కా శ్రీనివాస్, జయరాజ్, పూనెం నారాయణ పాల్గొన్నారు.

## ఇల్లందులో పర్యటించిన సింగరేణి డైరెక్టర్ పి పి



ఇల్లందు సూర్యా (మేజర్ న్యూస్)–సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ %ಡ% ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు శనివారం ఇల్లందు ఏరియా లోని జెకె–5, కోయగూడెం సి.హెచ్.పి. లలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.యం వి.కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. తరువాత డైరెక్టర్ (పి.పి) కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే ఉపరితల గనుల్లో ఎండా తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమి0చాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జియం ఎన్విరాన్మెంట్ సైదులు, జియం (ఎస్టేట్) రాధాకృష్ణ ఎస్ ఓ టు జీఎం రామస్వామి, పి.ఓ కే.ఓ.సి. గోవింద రావు జే.కే ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు, మేనేజర్ పూర్ణచందర్, సౌరభ్ సుమన్, క్యాలిటీ మేనేజర్ కె. రామదాస్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇల్లందులోఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపులో భాగంగా వర్గీకరణ ఉద్యమంలో అసలు బాసిన మాదిగ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఇల్లందు పట్టణంలోని 13వ నెంబర్ బస్తి16 వార్డులో శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన మాదిగ క్రియాశీలక కార్యకర్తల సమావేశంలో ఇల్లందు డివిజన్ ఇంచార్జి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మంతెన వసంతరావు మాదిగ మాట్లాడుతూ మాదిగ జాతిని యుద్ధంలో గెలిపించిన అమరులకు నివాళులర్పించారు. మాదిగ జాతికి సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పును ఇచ్చి రాష్ట్రాలే వర్గీకరణ చేసుకోవచ్చని పేర్కొనడం శు భదాయకమన్నారు. ఈ తీర్పులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో తీర్మానం చేశారన్నారు. శాసనమండలిలో చట్టబద్ధత కల్పించార ని అయినప్పటికీ నివేదికలో ఉన్న కొన్ని లోపాలను సవరణ చేసి ఎస్సీలను గ్రూపులుగా కాకుండా ఏబిసిడిలుగా వర్గీకరించి ఎస్టిలో ఉండబడిన 59 కులాలకు సామాజిక న్యాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా సన్నాహక ప్రదర్శనలు రాష్ట్రంలో జరుగుతున్నాయని ఈ సందర్భంగా మార్చి 3 -3-2025న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మందకృష్ణ మాదిగ పర్యటిస్తున్నారని ఈ సందర్భంగా మాదిగ బిడ్డలందరూ హాజరై కొత్తగూడెం మందకృష్ణ మాదిగ పర్యటనను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాచపల్లి శ్రీనివాస్ మాదిగ, ఈదుల ముత్తయ్య మాదిగ, కుక్క రాము మాదిగ,ఎలకపల్లి శ్రీను మాదిగ, ఎలకపల్లి ప్రసాద్ మాదిగ,ఎలుక పల్లి కాషాయ మాదిగ,ఈదుల జ్యోతి, ఎలకపల్లి చంద్రకళమాదిగ, మిట్టపల్లి స్వరూప మాదిగ, రాచపల్లి పోచమల్ల మాదిగ, ఎలకపల్లి తార మాదిగ, కాగితపు సౌజన్య మాదిగ రాచపల్లి శోభ మాదిగ, ఈదుల శివ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి గౌతమి స్వర్ణ నంది అవార్డుకు ఎంపికైన ఇల్లందు వాసులు

**- శివశక్తి దండు సారయ్య, లాయర్ కీర్తి కార్తిక్, డాన్స్ మాస్టర్ కదారి వెంకటేష్**







శివశక్తి దండు సారయ్య, లాయర్ కీర్తి కార్తిక్, సీనియర్ డాన్స్ మాస్టర్ కదారి వెంకటేష్

ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)-విశ్వ వ్యాఖ్యత ఆర్ట్స్ అండ్ కల్చర్ అకాడమీ కె .ఎన్. డి. సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి జాతీయస్థాయి గౌతమి స్వర్ణ నంది అవార్డుకు ఇల్లందు వాసులు శివశక్తి దండు సారయ్య, లాయర్ కీర్తి కార్తిక్,డాన్స్ మాస్టర్ వెంకటేష్ ఎంపికైనట్లు తెలిపారు. కరోనా టైంలో మరియు పేదవారికి, కళాకారులకి, క్రీడాకారులకి, ఆర్థిక సహాయ సహకారాలతో పాటు ఎంతోమందికి సేవ చేసినందుకు ఉత్తమ సామాజిక సేవ జాతీయ స్థాయి గౌతమి స్వర్ణ నంది అవార్డు ను శివశక్తి దండు సారయ్య కి ప్రకటించడం జరిగిందని, అలాగే ఉత్తమ లాయర్ గా సేవలు అందిస్తున్నటువంటి ఇల్లందు కోర్టు న్యాయవాది కీర్తి కార్తిక్ గారికి ప్రకటించడం జరిగిందని, సింగపూర్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇల్లందు సీనియర్ డాన్స్ మాస్టర్ కదారి వెంకటేష్ కి అందజేస్తున్నారు. ఉగాది పురస్కారాలు సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి ఆహ్వానందినట్లు తెలిపారు.. మార్చి 16 తేదీ నాడు హైదరాబాద్ వేదికగా త్యాగరాయ గానసభ మెయిన్ హాల్ చిక్కడపల్లి లో ఈ కార్యక్రమానికి వచ్చి అవార్డు తీసుకోవాల్సిందిగా కమిటీ సభ్యులు తెలియజేశారని తెలిపారు. మాకు ఈ అవార్డు ప్రకటించడం వల్ల చాలా సంతోషంగా ఉందని శివశక్తి దండు సారయ్య, లాయర్ కీర్తి కార్తిక్, సీనియర్ డాన్స్ మాస్టర్ కదారి వెంకటేష్ తెలిపారు.

# టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఎల్ వి సూర్యనారాయణ కు సన్మానం

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )- టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం ఆధ్వర్యంలో డైరెక్టర్ అపరేషన్( ఓ పి ) ఎల్ వి సూర్యనారాయణ పదవి భాధ్యతలు స్వీకరించిన తర్వాత కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో శనివారం విధులలో ఉన్నవారిని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో టీబీజీకేఎస్ కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, నాగల్లి వెంకటేశ్వర్లు,సెంట్రల్ కమిటీ మెంబర్ రాసూరి శంకర్, కాగితపు విజయ్ కుమార్, మీసాల మురళి,ఫిట్ సెక్రటరీలు సూర్యనారాయణ, సూరజ్,వెంకటేశ్వర్లు, ఈశ్వర్, తిరుపతి, రవి వర్మ, జైపాల్, అమరేందర్ అనుదీప్, కళ్యాణ్, ఇమ్రాన్, సుధాకర్, మనోహర్, రవి టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.




# బోడు రోడ్ సెంటర్ ట్రాఫిక్ ఇబ్బందులను పరిశీలించిన సిఐ సురేష్

**- రహదారి ఆక్రమణలను తొలగించాలని ఆదేశం**



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు రోడ్ సెంటర్లో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ శనివారం సాయంత్రం పరిశీలించారు. సైడ్ కాల్వల మీదకు వ్యాపారాలు చేస్తుండటంతో వ్యాపారులను పిలిచి ఎవరు కూడా సైడ్ కాల్వ దాటి ఉండ కూడదని, సైడ్ కాల్వపై కూడా వేసిన రేకులను కూడా తొలగించాలని ఆదేశించారు. రెండు రోజుల్లో తొలగించక పొతే తామే తొలగించాల్సి వస్తుందని హెచ్చరించారు. సైడ్ కాల్వల మీద కూడా వ్యాపారాలు చేయడంతో కొనుగోలుకు వచ్చే వినియోగదారుల ద్విచక్ర వాహనాలు నడీ రోడ్ పై పెడుతుండడంతో ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. వ్యాపారులే వారివారి స్థలాల్లో ఉంటె ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ ట్రాఫిక్ ఇబ్బందులపై ఇప్పటికే ఎంపీడీఓ, ఎస్సై, పంచాయతీ కార్యదర్శి వచ్చి వ్యాపారులకు నోటీసులు ఇచ్చి పదిరోజులు గడిచింది. అయినా స్పందన లేక పోవడంతో సిఐ రంగంలోకి దిగారు. ప్రతీ శనివారం వారాంతపు సంత టేకులపల్లిలో నిర్వహించడం, ఆరోజు సాయంత్రం కాగానే ట్రాఫిక్ పెరిగి వాహనాల రాకపోకలకు మరింత ఇబ్బంది ఏర్పడుతుంది. బోడు రోడ్ సెంటర్ డివైడర్ నుంచి ఇల్లందు - కొత్తగూడెం హైవే రోడ్ వరకు ఇరుపక్కల సైడ్ కాల్వ దాటి వ్యాపారాలు చేస్తే ఖఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని సిఐ హెచ్చరించారు. ముఖ్యకంగా కూరగాయల వ్యాపారాలు రోడ్డుపైకి వచ్చి కూరగాయలు పెట్టడం, కొనుగోలుకు వచ్చే వారి వాహనాలు నడీ రోడ్ పై పెడుతుండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సింగరేణి కోయగూడెం ఉపరితల గని నుంచి బొగ్గు తీసుకు పోయే లారీలు డివైడర్ ముగింపు వద్ద నానా యాతన పడాల్సి వస్తుంది. డివైడర్ ముగింపు వద్ద ఏర్పడ్డ పెద్ద గొయ్యి ప్రమాదభరితంగా తయారైందని స్థానికులు సిఐకి వివరించారు. సింగరేణి అధికారులకు సమాచారం ఇచ్చి గొయ్యి పూడ్చే చర్యలు చేపడతామన్నారు.

# మాదిగ వర్గీకరణ పోరులో ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘన నివాళులు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-మాదిగ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరవీరులకు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ వెంకన్న, మహాజన సోషలిస్టు ఇస్తారి ఆధ్వర్యంలో టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతి కోసం వారి చేసిన సేవలను స్మరించుకున్నారు. మాదిగ వర్గీకరణ కోసం వారి చేసిన పోరాటం మరువలేనిదని వర్గీకరణ దిశగా అడుగులు ముందుకు పడటానికి వారి యొక్క పోరాట ఫలితమేనని భావిస్తూ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోలే పొంగు లక్ష్మణ్, గుగ్గిళ్ళ వెంకన్న, కుక్కమూడి శంకర్, ప్రసాద్, బండారి శ్రీను, చినుక శ్రీకాంత్, గుగ్గిళ్ళ సావిత్రి, బోడ మంచ, ఇస్లావత్ చందా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ అమరవీరుల దినోత్సవం



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-మండల వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ అమరవీరుల దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని అయ్యన్నపాలెం, చంద్రుగొండ, ఉత్తరపంటూ (శ్రీనగర్ కాలనీ), లో ఎమ్మార్పీఎస్ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మాదిగ రిజర్వేషన్ పోరాటం కోసం ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఉద్యమంలో పాల్గొని రిజర్వేషన్ కోసం పోరాడి, తమ ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యమాలు చేసి అదే ఉద్యమంలో అసువులు బాసిన వారందరికీ ఘనంగా నివాళులర్పించారు. వారి త్యాగ ఫలితమే నేడు ఎమ్మార్పీఎస్ రిజర్వేషన్ సాధించడం జరిగిందని స్మరించుకొని నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు నారపోగు మధు, మాజీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ చాపలమడుగు రామరాజు, సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎన్ వెంకటేశ్వర్లు, కాకటి నరేష్, కుక్కుమూడి లక్ష్మీనారాయణ, కొంద్రు కుమారు, కొంద్రు వెంకటేశ్వర్లు, జె వెంకటేశ్వర్లు ఎనుగంటి నాగార్జున, కె విజయ్, పెద్ద వెంకటి, రాజేష్, శ్రీనాథ్, రెడ్డిపోగు సురేష్, కంచర్ల రాజేష్, పెంబుల నవీన్, కుక్కుమూడి తిరుపతి, ఎనుగంటి గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా యువకుడు మృతి

**- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన యువకుడి తండ్రి**



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది.. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చంద్రుగొండ మండలం మంగయ్య బంజర్ గ్రామానికి చెందిన నక్క రాంబాబు చిన్న కుమారుడు నక్క మనోహర్ (22) తన ఇంటి వెనుక ఉన్న జామ చెట్టుకు అనుమానస్పదంగా ఉరి వేసుకుని మృతి చెందాడు. ఇదే విషయమై తండ్రి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. తన కుమారుడు 2025 ఫిబ్రవరి 28వ తేదీన రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో భోజనం చేసి నిద్రపోయాడు అనంతరం ఉదయం 5:45 నిమిషాలకు మా ఇంటి వెనక ఉన్నటువంటి జామ చెట్టుకు తాడుతో ఉరివేసుకొని కూర్చుండిపోయి ఉన్నాడని. మా ఇంటి పక్కన వాళ్ళు చూసి కేకలు వేయడంతో నేను వెళ్లి కిందకు దింపి కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాను అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారని మృతదేహాన్ని మార్చురీలో ఉంచి రావడం జరిగిందన్నారు. తన కుమారుడు ఉరిపై పలు అనుమానాలు ఉన్నాయని వెంటనే విచారణ చేపట్టి తమ కుమారుడి మరణానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.